నిజాలు నిర్భయంగా చెప్పే

# చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

**మంచిమాట**

బాధ కలిగినా, సంతోషం కలిగినా మనల్ని మనం కౌగిలించుకోలేం, మన భుజాలమీదపడి మనం ఏడవనూలేం. ఏ ఫీలింగ్స్‌కి అయినా 'మన' అనేవారు ఉండాలి. అందుకే ఆత్మీయుల్ని ఎప్పుడూ దూరం చేసుకోకూడదు.


**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 02 శుక్రవారం, జనవరి 02, 2026 , పేజీలు - 12 వెల : 2/-


## 2027 ఆగస్టు 15 నాటికి బుల్లెట్ రైలు

- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి




## న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

స్విస్ హోటల్‌లో పేలుడుకు 40మంది మృతి




## రాజకీయ మనుగడ కోసం జలవివాదం

● వరుస ఎన్నికల్లో ఓటమితో తెరపైకి నీటి పంచాయితీ ● ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ● బిఆర్ఎస్ హయాంలో నీటి వాటాలు వదులుకున్నారు ● కెసిఆర్, హరీష్ రావుల సంతకాలు బయటపెడతా ● కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారు ● తెలంగాణ వాటాను మనం వాడుకోలేని దుస్థితికి తెచ్చారు ● అసెంబ్లీలో ఆరోగ్యకరమైన చర్చకు రావాలి ● 'నీళ్లు-నిజాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ● మీడియాతో సిఎం రేవంత్ కీలక అంశాలు వెల్లడి



**హైదరాబాద్,జనవరి 1:** పాలమూరు సహా అనేక విషయాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు జలదోపిడీ అంటూ ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు.నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్దాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు.


మిగతా2లో...




## తిరుమల లడ్డూకు భలే గిరాకీ

**భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు**

**తిరుమల,జనవరి 1 :** గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్


మిగతా2లో...


## రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు..

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న సామాజిక వేత్తలు**




## రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం

● కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు ● బిఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కెటిఆర్



**హైదరాబాద్,జనవరి 1 :** క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. గత రెండు సంవత్సరా లుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కెటిఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు,


మిగతా2లో...


## గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

● ఫ్యూచర్ సిటీతో కొత్త జిల్లాకు ఛాన్స్ ● కసరత్తు చేస్తోన్న ప్రభుత్వం



**హైదరాబాద్,జనవరి 1 :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో


మిగతా2లో...




## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- మెదక్ ఎంపి రఘునందన్ డిమాండ్**

**సిద్దిపేట,జనవరి 1 :** పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎ÷-లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ కళలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని


మిగతా2లో...


## గవర్నర్ నజీర్‌కు పలువురు శుభాకాంక్షలు



**విజయవాడ,జనవరి 1 :** ఆంధ్రప్రదేశ్ లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజకీయ మనుగడ కోసం జలవివాదం

(మొదటి పేజీ తరువాయి)

తల వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్లు శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ది పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానం పలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం అని సీఎం అన్నారు. ఇదిలావుంటే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

# తెలంగాణ విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలి

**మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సిఇవో వినతి**

**హైదరాబాద్,జనవరి 1 :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి-సాట్ నెట్‌వర్క్ ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన విద్యావిధానంలో టి-సాట్ భాగస్వామ్యం' పేరుతో టి-సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి-సాట్ మొదటి స్థానంలో నిలిచి, తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి-సాట్ ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి-సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి-సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనంలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందర్భంగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.

# రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి 'ఇది నా జెండా'అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు ? 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు.ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# భారత్ సార్వభౌమాదికారాన్ని తక్కువ చేసే యత్నం

**• చైనా తీరుపై మండిపడ్డ ఎంపి అసదుద్దీన్**



**హైదరాబాద్,జనవరి 1 :** భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు. ఇండోపాక్ సమరాన్ని మధ్యవర్తిత్వం ద్వారా ఆపినట్లు చైనా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఆ వ్యాఖ్యలను ఖండించాలని, మూడవ దేశం జోక్యం చేసుకోలేదన్న విషయాన్ని చెప్పాలని ఓవైసీ కోరారు.



# నంద్యాల జిల్లాలో దారుణ ఘటన

**- ముగ్గురు బిడ్డలను కడతేర్చి తండ్రి ఆత్మహత్య**

**నంద్యాల,జనవరి 1 :** కడుపున పుట్టిన పిల్లలను తల్లిదండ్రులు ఎంతో అపురూపంగా చూసుకుంటారు. అలాంటిది ఓ తండ్రి మాత్రం పిల్లల విషయంలో ఎంతో కర్కశంగా ప్రవర్తించాడు. తన రెక్కల కింద దాచుకోవాల్సిన చిన్నారులను తనే పొట్టనబెట్టుకున్నాడు. ఆపై అతడూ దారు ణానికి పాల్పడ్డాడు. నంద్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. నంద్యాల జిల్లా తొడుములదిన్నెలో దారుణం జరిగింది. కన్నబిడ్డలను అతి కిరాతకంగా చంపేశాడో తండ్రి. తన ముగ్గురు పిల్లలను కడతేర్చిన తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చనిపోయిన ముగ్గురు చిన్నారులు కావ్య(7), ధ్యానేశ్వరి(4), గగన్(2)లుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అసలు ముగ్గురు చిన్నారులను తండ్రి ఎందుకు చంపేశాడు? ఇందుకు గల కారణాలు ఏంటి? కుటుంబ కలహాలు ఏమన్నా ఉన్నాయా? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# 2027 ఆగస్టు 15 నాటికి బుల్లెట్ రైలు

**న్యూఢిల్లీ,జనవరి 1 :** 2027, ఆగస్టు 15న దేశంలో తొలి బుల్లెట్ రైలును ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం వెల్లడించారు. ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైలు ప్రాజెక్టు వచ్చే ఏడాది ఆగస్టు 15కు పూర్తవుతుందని, దశల వారీగా కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. తొలుత సూరత్-బిల్మోరా, తర్వాత వాపి-సూరత్,వాపి-అహ్మదాబాద్, థాణె-అహ్మదాబాద్‌ల మధ్య కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, దీంతో ముంబై-అహ్మదాబాద్ కారిడార్ పూర్తవుతుందని ఆయన వివరించారు. 508 కి.మీ దూరం ఉన్న ఈ కారిడార్‌లో గంటకు 320 కి.మీ వేగంతో బుల్లెట్ రైలు ప్రయాణిస్తుందని, ఈ రెండు స్టేషన్ల మధ్య ప్రయాణ కాలం 2 గంటల 17 నిమిషాలని ఆయన చెప్పారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో అపశృతి

**న్యూఢిల్లీ, జనవరి 1 :** నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు-జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

# తిరుమల లడ్డూకు భలే గిరాకీ

(మొదటి పేజీ తరువాయి)

27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్టలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తితిదే పేర్కొంది.

# రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు..

**హైదరాబాద్ : జనవరి 1 :** న్యూ ఇయర్ వేళా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు ఆల్ టైం రికార్డును బ్రేక్ చేశాయి. 2025 డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో ఏకంగా రూ.5,102 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయాని ఎక్సైజ్ అధికారులు వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో మాత్రమే సుమారు రూ.750 కోట్ల వరకు అమ్మకాలు జరగడం విశేషం. దీంతో ఇప్పటి వరకు ఉన్న రికార్డులన్నీ బ్రేక్ అయ్యాయి. ఇందుకు గల కారణాలను ఎక్సైజ్ వివరించారు.హైదరాబాద్ : న్యూ ఇయర్ వేళా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు ఆల్ టైం రికార్డును బ్రేక్ చేశాయి. 2025 డిసెంబర్ నెలలో హైదరాబాద్‌లో ఏకంగా రూ.5,102 కోట్ల విలువైన మద్యం విక్రయాలు జరిగాయాని ఎక్సైజ్ అధికారులు వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా డిసెంబర్ 30, 31 తేదీల్లో మాత్రమే సుమారు రూ.750 కోట్ల వరకు అమ్మకాలు జరగడం విశేషం. దీంతో ఇప్పటి వరకు ఉన్న రికార్డులన్నీ బ్రేక్ అయ్యాయి. ఇందుకు గల కారణాలను ఎక్సైజ్ వివరించారు.

# గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేయనున్నట్టు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుండగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు.మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు - మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో పతకాల పంట

- పలు విభాగాల్లో రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకాలను కైవసం చేసుకున్న అధికార యంత్రాంగం







చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే శౌర్య, మహోన్నత, ఉత్తమ, కఠిన సేవ, సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది. విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ, అంకితభావం, అసమానమైన సేవలందించినందుకు అధికారులకు ఈ విశిష్ట గౌరవం దక్కింది. ఈ జాబితాలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ యంత్రాంగం చోటు దక్కించుకుంది.తెలంగాణ పోలీస్ మహోన్నత సేవా పతకాలను కరీంనగర్ కమిషనరేట్ అధికారులు అడిషనల్ ఎం. భీంరావు, అడిషనల్ పి.వెంకట రమణలు ఈ గౌరవప్రదమైన పతకానికి ఎంపికయ్యారు.విధి నిర్వహణలో అత్యుత్తమ అంకితభావం ప్రదర్శించినందుకు కరీంనగర్ సిటిసి సబ్-ఇన్‌స్పెక్టర్ సయ్యద్ అన్వర్, చిగురుమామిడి సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ఇ.చుక్కా రెడ్డి ఉత్తమ సేవా పతకాలకు ఎంపికయ్యారు.క్లిష్టతరమైన విధులను సమర్థవంతంగా నిర్వహించినందుకు కరీంనగర్ కమిషనరేట్ ఇన్‌స్పెక్టర్లుటి.కరుణాకర్, వి.శ్రీనివాస్, ఎ.సత్యనారాయణలు, సబ్-ఇన్‌స్పెక్టర్ ఏ.సత్యనారాయణ,అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్లు ఖాజా జమలుద్దీన్, సయ్యద్ పాషా, టి.మనోజ్ కుమార్, ఆర్.సమ్మయ్య,ఎన్.దామోదర చారి, గోలాడ సదయ్య, ఎండి.అంకుషావలి కఠిన సేవా పతకాలకు ఎంపికయ్యారు. హెడ్ కానిస్టేబుళ్లుపి.శ్రీనివాస్, పి.చంద్రమౌళి, పి.శ్రీరాములు, బి.అంజయ్య, ఇ.తిరుపతి, సయ్యద్ అలీముద్దీన్, ఎండి.ఖాజా అజీముద్దీన్, టి.కైలాస్ సింగ్, బి.రవీందర్ రెడ్డి,సిహెచ్. ఆంజనేయులు,ఎస్.రాంచందర్, ఎం.మల్లయ్య, ఎండి.సుల్తాన్ సలావుద్దీన్,కానిస్టేబుళ్లు పి.కొమురయ్య, బి.సత్యనారాయణ, జి.అంజయ్య, కె.లింగారెడ్డిలు సేవా పతకాలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పతకాలు సాధించిన ప్రతీ ఒక్కరిని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డులు వారి వృత్తిపరమైన బాధ్యతను మరింత పెంచుతాయని , తోటి సిబ్బందికి స్ఫూర్తినిస్తాయన్నారు.

# సమిష్టిగా రోడ్డు ప్రమాదాలను నియంత్రిద్దాం..

- ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి
- ట్రాఫిక్ రూల్స్ వాహనదారులు. ప్రజలు పాటించాలి
- పెద్ద ఎత్తున అవగాహన ప్రజలకు కల్పించాలి
- జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ప్రారంభ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే





చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కరీంనగర్ జిల్లాలో సమిష్టిగా అందరం కలిసి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేద్దామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు సహకరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ రోడ్డు మాసోత్సవం సందర్భంగా గురువారం రవాణా శాఖ, ఆర్టీసీ, ఆర్ అండ్ బి ఎక్సైజ్ పోలీసులు నేషనల్ హైవేతో పాటు వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జనవరి ఒకటి నుంచి 31 వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం జరుగుతుందని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సామాజిక బాధ్యతగా ట్రాఫిక్ రూల్స్ అందరు పాటించేలా పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావాలన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని తద్వారా వారి తల్లిదండ్రులకు వివరించేలా చూడాలన్నారు. ఇందుకు ప్రైవేట్ స్కూల్స్ యజమాన్యాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యము, జాగ్రత్త, అతివేగము, డ్రంకన్ డ్రైవ్, మొబైల్ ఫోను మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడపవద్దని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో అధికారులు విద్యార్థులను విస్తృతంగా భాగస్వాములు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, బ్లాక్ స్పాట్స్ వద్ద తగిన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు రవాణా శాఖ, పోలీస్ శాఖ సంయుక్తంగా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.
వాహనాల్లో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలన్నారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే నడపాలన్నారు. ఈ సందర్భంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలకు సంబంధించిన ఫ్లెక్సీ పోస్టర్లు కరపత్రాలను అదనపు కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిటిసి పురుషోత్తం డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి,ఆర్టీసీ ఎక్సైజ్ ఆర్ అండ్ బి నేషనల్ హైవేస్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్వే నెంబర్ 1073 'ఊ' ఎకరం భూమికి పట్టా ఎక్కడ

**- సర్వే నెంబర్ 1084లో లక్ష్మయ్య పేరు పహాని ఆన్లైన్లో మాయం**

**- 1980 నాటి భూమి రికార్డులు గల్లంతు రెవెన్యూ శాఖ వైఫల్యమా**

**- కూ సమాధానం లేని పరిస్థితి న్యాయం ఇంకా బ్రతికే ఉందా**



చర్చ, సుజాతనగర్ :భూమి హక్కుల రక్షణ కోసం చట్టాలు ఉన్నా, ఆ చట్టాలను అమలు చేసే వ్యవస్థే చేతులు ఎత్తేస్తే సాధారణ పౌరుడు ఎవరిని ఆశ్రయించాలి
సర్వే నెం.1073 'ఊ' ఎకరం భూమిపై పట్టా పోరాటం
గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1073 'ఊ' లో దశాబ్దాలుగా సాగులో ఉన్న ఎకరం భూమికి ఇప్పటికీ పట్టా లభించకపోవడం తీవ్ర వివాదానికి దారి తీస్తోంది.
భూమి వివరాల ప్రకారం 1980 సంవత్సరంలో
శనగ స్వామి పేరు మీద భూమి స్పష్టంగా రికార్డుల్లో ఉన్నట్టు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అయితే నేటి రెవెన్యూ రికార్డుల్లో మాత్రంఆ భూమి పహానిలో కనిపించడం లేదు.
సర్వే నెం.1084 తండ్రి లక్ష్మయ్య పేరు ఆన్లైన్లో మాయం
ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే సర్వే నెంబర్ 1084లో, శనగ స్వామి తండ్రి లక్ష్మయ్య పేరు మీద ఉన్న పహాని ఆన్‌లైన్ రికార్డుల్లో పూర్తిగా మాయమైంది.
ఇది కేవలం సాంకేతిక లోపమాలేదా ఉద్దేశపూర్వకంగా చేసిన మార్పా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
1980 నాటి భూమి కానీ రికార్డులు లేవట
రెవెన్యూ శాఖను సంప్రదించగాఅధికారులు ఇస్తున్న సమాధానం ఒక్కటే "రికార్డులు లేవు మా దగ్గర ఏమీ లేదు"
ఇది చట్టపరంగా అత్యంత తీవ్రమైన అంశమని న్యాయవాదులు స్పష్టం చేస్తున్నారు. ఎందుకంటే,భూమి రికార్డులు ప్రభుత్వ ఆస్తి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ శాఖదే రికార్డులు మాయం అయితేబాధ్యత అధికారులదే గానీ, రైతుదీ కాదు కూడా తప్పించుకునే సమాధానంసమాచార హక్కు చట్టం కింద ప్రశ్నలు వేస్తేరెవెన్యూ శాఖ ఇచ్చిన సమాధానం మరింత కలవరపరిచేలా ఉంది "సరైన సమాచారం ఇవ్వలేముమీరు స్వయంగా వచ్చి రికార్డులు పరిశీలించవచ్చు"
చట్టం ప్రకారంసమాచారం సేకరించి ఇవ్వాల్సిన బాధ్యత అధికారులదేపౌరుడిని రికార్డులు వెతుక్కోమనిచెప్పడం చట్టానికి విరుద్ధం1073 'ఊ' కింద పట్టా ఎందుకు ఇవ్వడం లేదు
ప్రభుత్వం తీసుకొచ్చిన 1073 'ఊ' నిబంధనలు దీరెకాలంగా ప్రభుత్వ భూముల్లో సాగు చేస్తున్న వారికి పట్టా ఇవ్వాలనే ఉద్దేశంతో రూపొందించబడ్డాయి.
అయితే, సాగు నిరంతరం జరుగుతున్నా కుటుంబం తరతరాలుగా ఆ భూమిని వినియోగిస్తున్నా పాత యజమాని పేర్లు స్పష్టంగా ఉన్నా పట్టా ప్రక్రియ ఎందుకు ముందుకు కదలడం లేదు రికార్డులు మాయం అయితే బాధ్యత ఎవరిది?
ఇక్కడ ప్రధాన న్యాయ ప్రశ్న ఇదే
ప్రభుత్వ రికార్డులు మాయమైతే
దానికి బాధ్యత ఎవరిది
పౌరుడిదా%ా% లేక అధికారులదా?
భూమి రికార్డులు గల్లంతయితే
శాఖాపరమైన విచారణ జరగాలి
బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
కానీ ఇక్కడ అలాంటి ప్రయత్నమే కనిపించడం లేదు.
చట్టపరంగా అందుబాటులో ఉన్న మార్గాలు
ఈ వ్యవహారంలో బాధిత కుటుంబానికి లీగల్‌గా ఉన్న అవకాశాలు:
1. జిల్లా కలెక్టర్‌కు సమగ్ర ఫిర్యాదు
2. పాత రికార్డుల పునర్నిర్మాణం (రికన్స్ట్రక్షన్ అఫ్ రికార్డ్స్) కోసం దరఖాస్తు
3. అప్పీల్ రాష్ట్ర సమాచార కమిషన్
4. హైకోర్టులో రిట్ పిటిషన్ (ఆర్టికల్ 226)
5. మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించడం
ప్రభుత్వానికి సంధిస్తున్న ప్రశ్నలు
సర్వే నెం.1073 'ఊ' భూమి రికార్డులు ఎలా మాయమయ్యాయి
సర్వే నెం.1084లో లక్ష్మయ్య పేరు తొలగింపుకు ఎవరు బాధ్యులుకి పూర్తి సమాచారం ఇవ్వడంలో రెవెన్యూ శాఖ ఎందుకు విఫలమవుతోంది1073 'ఊ' పట్టాలు ఏ ప్రమాణాలతో మంజూరు అవుతున్నాయిఇది ఒక్క వ్యక్తి సమస్య కాదు.
ఇది భూమి హక్కులపై ప్రజల విశ్వాసానికి సంబంధించిన ప్రశ్న.
న్యాయం నిజంగా బ్రతికే ఉంటే
రికార్డులు వెలుగులోకి రావాలి
బాధ్యులపై చర్యలు జరగాలి
అర్హులైన వారికి పట్టాలు మంజూరు కావాలి
లేకపోతే, "చట్టం పుస్తకాల్లో బాధ ప్రజల జీవితాల్లో"
అనే వాస్తవం మరింత బలపడుతుంది.

## ప్రత్యేక పూజలు చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్





చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కొండగట్టు ఆంజనేయస్వామి, వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి, శాలువాతో సన్మానించారు.కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నానని మంత్రి తెలిపారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు, బడుగు బలహీన వర్గాలకు చేరాలని, వారికి మరింత ఉపయోగపడేలా కృషి చేస్తామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచానని, ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



చర్చ:- మానకొండూర్ :బెజ్జంకి క్రాస్ రోడ్ వద్ద గురువారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బెజ్జంకి ఎక్స్ రోడ్ గ్రామ పంచాయితీ భవనం లో నూతన సర్పంచ్ చిట్టంపల్లి రవళి ఆధ్వర్యంలో ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు పంచుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం క్యాంపు కార్యాలయం తరఫున 2026 సంవత్సరపు క్యాలెండర్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, లక్ష్మీనారాయణ గౌడ్, బెజ్జంకి, గన్నేరువరం, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ముస్కు ఉపేందర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష, వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బైర సంతోష్, పసుల వెంకటి, రాజు, వాల అంజుత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భూమి ఇచ్చిన సర్పంచ్ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే భూమిపూజ



చర్చ, జగిత్యాల : బీర్పూర్ మండలం లోని తుంగూర్ గ్రామానికి అర్న కోట రాజగోపాల్ రావు సర్పంచ్ గా గెలిచాడు. మొదటి పనిగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పై ఆలోచన చేశారు. ఎవరో ఇచ్చేదేంది అని అనుకున్నాడో ఏమో తన భూమినే పంచాయతీ భవనం కోసం విరాళంగా ఇచ్చేశాడు. ఇదే విషయం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు చెప్పేశాడు. అభివృద్ధి పనులపై నిరంతరం ఆరాట పడే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తన వంతుగా 20 లక్షల రూపాయలను పంచాయతీ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారు. గురువారం తుంగూర్ లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా భవన నిర్మానానికి భూమి పూజ కార్యక్రమం పూర్తయ్యింది. అదే వేదికగా స్థల ధాత ఆ గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రావు తన భూమిని ప్రభుత్వానికి ఇచ్చేస్తు రూపొందించిన ఆఫీడవిట్ పత్రాన్ని డి.ఈ మిలింద్ కు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కే డీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, ఉప సర్పంచ్ శీలం లింగన్న, వార్డు సభ్యులు, మండల, గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత రోడ్డు భద్రతపై విస్తృత ప్రచారం చేపట్టాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రతకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కట్టుబాటుగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదనే అంశంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రతా సందేశాలతో కూడిన బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ సమర్థవంతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా ఆర్టిఏ అధికారి జోషి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మనోహర్, వెంకట పుల్లయ్య, తదితరులు, రవాణా శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గరిమెళ్ళపాడు హెచ్ ఎన్ టీ సీ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, గురువారం గరిమెళ్ళపాడు హెచ్ఎన్టీసి నర్సరీని సందర్శించారు. సుమారు 72 ఎకరాల్లో విస్తరించి ఉన్న గరిమెళ్ళపాడు హెచ్ఎన్టీసి ను పూర్తిగా కలియతిరిగి పరిశీలించారు. గతంలో ఉన్న పాత భవనాలను ఒక్కొక్కటిగా నిశితంగా పరిశీలించారు.అలాగే ప్రస్తుతం నర్సరీలో ఉన్న మొక్కలు, గతంలో ఉన్న మొక్కలు, వివిధ విభాగాలు తదితర ప్రతి ప్రాంతాన్ని క్షుణ?ంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి, హార్టికల్చర్ సిబ్బంది రాజారామ్ నుండి పూర్తి వివరాలు తెలుసుకున్నారు.తదనుగుణంగా గతంలో నర్సరీ ఏ విధంగా ఉండేదో, ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందో సమీక్షించి, మళ్లీ పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి అవసరమైన చర్యలపై ప్రణాళికలు రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకప్పటిలాగా మళ్లీ పూర్వ వైభవం తీర్చిదిద్దేలా చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చించి ప్రణాళికలు రూపొందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

శుక్రవారం,
జనవరి 02, 2026
నిజాలు నిర్భయంగా చెప్పే
చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



## ముగిసిన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమము



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కుష్టువ్యాధి గ్రస్తుల గుర్తింపు సర్వే పూర్తయినట్లుగా డిఎంహెచ్ఓ డాక్టర్ తూకారాం రాథోడ్ తెలిపారు ,గత నెల 18 నుంచి 31 వరకు జరిగిన ఇంటి ఇంటి సర్వే కార్యక్రమంలో 1436 టీమ్లు పాల్గొని 247693 ఇండ్లను సందర్శించి ,8,89,635 మంది వ్యక్తులను, జిల్లాలో ప్రతి ఇంటిలోని వ్యక్తులను క్షుణంగా పరిశీలించి 1708 మంది కుష‘ అనుమానితులుగా గుర్తించడం జరిగింది. వీరిని ఈ నెల నుండి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యులు మరియు ఉప కేంద్రాలలో డీపీఎంఓలు నిర్ధారణ చేయడం జరుగుతుందని తెలియజేశారు, ఇప్పటివరకు వచ్చినటువంటి అనుమానిత కేసులలో నలుగురిని కుష్టు వ్యాధిగ్రస్తులు గా నిర్ధారించి ముందులు ఇవ్వడం జరిగిందని చెప్పారు సమాసమాజంలో ఎవరికైనా శరీరంపై రాగి వరంలో లేదా పాలిపోయిన మచ్చలు ఉండి తిమ్మిరిగా గిచ్చిన నొప్పి లేవకుండా ఉన్నటువంటి మచ్చలుగా గుర్తించినట్లయితే వారు తక్షణమే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి అది కుష్టు వ్యాధియా కాదా అని నిర్ధారించుకోవాలని తెలియజేశారు మరియు వ్యాధి ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును మరియు అంగవైకల్యాలకు దారి తీయకుండా చర్యలు తీసుకోవచ్చని చెప్పారు మరియు సమాజంలో ఇంకాకుష్టు వ్యాధిపై అనుమానాలు అపోహలు కలంకాలు ఉన్నాయి కాబట్టి వ్యాధి సోకిన వారు ఇంకా గోప్యంగా ఉండి సమాజంలో వ్యాధిని వ్యాపింప చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. బి.పుల్లా రెడ్డి, పిజియోతెరపిస్టు జి. భద్రు మరియు మోహన్ డి.పి.యం ఓ లు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన జిల్లా కేంద్ర గ్రంథాలయం





చర్చ భద్రాద్రి కొత్తగూడెం :జిల్లా కేంద్ర గ్రంథాలయం, భద్రాద్రి కొత్తగూడెం నందు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు గారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థినీ–విద్యార్థులకు మరియు పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పసుపులేటి వీరబాబు గారు మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్రంలోనే మన జిల్లాను మంచి స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. కష్టపడే ప్రతి విద్యార్థికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జీ. మణి మ ృదుల, రిటైర్డ్ ఉద్యోగి జీ. జాన్, విద్యార్థినీ–విద్యార్థులు, పాఠకులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### మారుమూల పేద గిరిజన గ్రామంలో బ్లాంకెట్లు (రగ్గులు) మరియు డ్రస్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిషుదేవ్ వర్మ గారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టిన రగ్గులు మరియు డ్రస్ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని నేడు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలలో పేద గిరిజనులకు 200 బ్లాంకెట్లు (రగ్గులు), 250టార్పాలిన్లు, 700 మందికి డ్రెస్ మెటీరియల్ను సుమారు రూ.10లక్షల విలువ గల వస్తువులను పంపిణీ చేయు కార్యక్రమాన్ని గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి.పాటిల్ ప్రారంభించినారు. ఇట్టి పంపిణీ చర్ల మండలంతో పాటు భద్రాచలం డివిజన్లోని గిరిజన గ్రామాల్లో పేదలకు పంపిణీ చేయాలని తెలిపినారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా కో–ఆర్డినేటర్ డా? ఎస్.ఎల్.కాంతారావు కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడారు. ఈ బ్లాంకెట్(రగ్గులు), టార్పాలిన్లు, డ్రస్ మెటీరియల్ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ స్టేట్ ద్వారా వచ్చినాయని, ‘అభయ’ ఫౌండేషన్ హైదరాబాద్ వారు వీటిని సమకూర్చారని, రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీ. శ్రీరాములు వీటిని అందజేసినారని, వీరి సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారందరికీ ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో డాఎస్. ఎల్. కాంతారావు, వై.సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, డావి. కామేశ్వరరావు, ప్రొఫెసర్.పి.పద్మ, ఆరుద్ర సత్యనారాయణ, ఆదినారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీసీఎల్ కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ మీట్లో డుండ్రా దుర్గకు ఘన విజయం



చర్చ, సింగరేణి :ఎస్సీసీఎల్ (సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్) ఆధ్వర్యంలో డిసెంబర్ 30 2025న నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ మీట్ఘనంగా ముగిసింది. ఈ క్రీడా పోటీలు శ్రీరాంపూర్ ఏరియా క ృష కాలనీ లోని శాంతి స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ ఎం. శ్రీనివాస్, జనరల్ మేనేజర్, శ్రీరాంపూర్ ఏరియా ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు ఉద్యోగుల్లో క్రమశిక్షణ, ఆరోగ్యం, సమన్వయాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ అథ్లెటిక్స్ మీట్లో 800 మీటర్ల పరుగుపందెంలో మణుగూరు కేయూ పీజీకి చెందిన మైండ్ అండర్ మేనేజర్ డుండ్రా దుర్గ అదుతే ప్రదర్శన కనబరిచి మొదటి స్థానం సాధించారు. ఈ విజయంతో దుర్గ కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ మీట్కు ఎంపిక కావడం విశేషం. డుండ్రా దుర్గ సాధించిన ఈ ఘన విజయం శ్రీరాంపూర్ ఏరియాతో పాటు సింగరేణి సంస్థకు గర్వకారణమని అధికారులు, సహోద్యోగులు కొనియాడారు.
భవిష్యత్తులో కోల్ ఇండియా స్థాయిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ ప్రజలారా మీ ఓటును సరి చేసుకోండి



చర్చ:– హుస్నాబాద్:రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ మరియు రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు హుస్నాబాద్ పురపాలక సంఘానికి సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును వార్డుల వారీగా మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ మున్సిపల్ కార్యాలయంలో నోటీస్ బోర్డు పై పబ్లికేషన్ చేయడం జరిగింది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఓటర్ లిస్టులో ఎవరైనా పేరు, చిరునామా తప్పుగా ఉంటే వాటి సవరణల కొరకు అలాగే ఒక వార్డుకు సంబంధించిన ఓటరు మరొక వార్డులోకి మార్పు కొరకు అభ్యంతరాలను మున్సిపల్ కార్యాలయంలో సంబంధిత ఓటరు లిఖితపూర్వకంగా ఈ నెల 10 వ తేదీ లోపు దరఖాస్తులు అందివ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలి

- ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష
- ఘనంగా పుష్పలత జన్మదిన వేడుకలు
- నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేత



చర్చ : వైరా : నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివ ృద్ధి కాంతులు వెల్లి విరియాలని డాక్టర్ కాప మురళీక ృష ఆకాంక్షించారు. వైరాలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యురాలు పదిమల పుష్పలత జన్మదిన వేడుకలు సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళ అయినఐదో వార్డుకు చెందిన కుల్సంబికి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై. బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీక ృష చేతుల మీదుగా కుట్టు మిషన్ ను గురువారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీక ృష మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళలను ఆదుకోవాలని ఉద్దేశంతో లయన్స్ క్లబ్ లో నుండి కుట్టు మిషన్లు గత నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ సద్వినియోగంచేసుకొని కుటుంబ జీవనోపాధికి తోడ్పడాలని పేర్కొన్నారు ఈ నూతన సంవత్సరం 2026లోకి గురువారం నాడు అడుగుపెడుతున్న లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులకు మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త కోరికలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిరయాలు కొత్త వేడుకలు కొత్త ఉత్సాహంతో ప్రజలందరూ కలకాలం ఉండాలని వారు పేర్కొన్నారు ఈ సంవత్సరం ఆనందాలు ప్రతి కుటుంబంలో అభివ ృద్ధి కాంతులు వెల్లి విరియాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పదిమల పుష్పలత జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగే శ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీతఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ రంగా సత్యనారాయణ లయన్స్ క్లబ్ సభ్యులు మాది నేనిదుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ సాయిబాబా మం దిరం కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలి...సర్పంచ్ పూజారి సామ్రాజ్యం

- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన పాలకవర్గం
- పలు చర్చిలకు కేక్ లు అందజేత



చర్చ, చర్ల :పంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలని చర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల కృషా?ర్జున్ రావు ల ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని బస్టాండ్ రోడ్ నందుగల బైబిల్ మిషన్ చర్చి, లక్ష్మీకాలనిలతో పాటు లూదరన్ చర్చి, సమ ృద్ధి జీవమందిరం, ఎబినేజర్ చర్చి, ఏసుప్రభు ప్రార్థనా మందిరం, బిలీవర్స్ చర్చి, ఏసుప్రభు ప్రార్థనా మందిరం, లెనిన్ కాలనీ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫాస్టర్లు ఏసుజీవం, ఆనందరాజు, యోహాన్, మీసాల లక్ష్మణ్, మేకల ప్రభుదాస్, జాషువా, పూజారి లక్ష్మీనారాయణలు సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులను దీవించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉప సర్పంచ్ కాపుల క ృషా?ర్జున్ రావు లు క్రిస్మస్, జనవరి 1 సందర్భంగా క్రిస్టియన్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా చర్చిలకు పది, ఐదు కేజీల కేక్ లను అందచేసి ఫాస్టర్ల సమక్షంలో కేక్ లను కట్ చేసారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఫాస్టర్ల ఆశీర్వాదం తీసుకున్నారు. పంచాయతీల పాలన సజావుగా సాగి అభివ ృద్ధి దిశగా పయనించాలని ఏసుక్రీస్తును వేడుకున్నారు. ఎటువంటి ఆటంకాలు కలగకుండా న్యాయ పాలనతో ప్రజలకు మేలు జరగాలని ప్రార్థించారు. తమకు ఓటువేసి గెలిపించిన ఓటర్లకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల ఫాస్టర్లు సర్పంచ్, ఉపసర్పంచ్ లను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాసిగంటి సంధ్య, కట్టం కన్నారావు, కుక్కడపు రాజేశ్వరి, కేసరి నవీన, కల్లూరి మహేంద్ర, వేల్పుల శివక ృష, మచ్చ రాణి, యాలం రమేష్, ముత్యాల శివప్రసాద్, పలక పుష్పావతి, వరదల వరలక్ష్మి, పొదుపుకంటి సమ్మక్క, గుండేపూడి భాస్కరరావు, సింగా సంతోష్, కట్టం స్పందన లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లి శ్రీకాంత్, ఆలం శివ, మహేష్, పండు, శీలం సాగర్, కొర్ల మోహన్ రావు పాల్గొన్నారు.

# హ్యాపీ న్యూ ఇయర్ రేవంత్ అన్న..

- ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వెలిచాల రాజేందర్ రావు..
- కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి..
- మేయర్ పీఠం దక్కించుకోవాలి..
- సీఎం రేవంత్ రెడ్డి సూచన..



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం హైదరాబాదులో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. కరీంనగర్ నియోజకవర్గంలో 20 గ్రామాలు ఉండగా ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 11 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఒంటి చేత్తో గ్రౌండ్లో ఉండి గెలిపించానని ముఖ్యమంత్రికి రాజేందర్ రావు వివరించారు. సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలపై ప్రత్యేక ద ృష్టి సారించానని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక నుంచి వారి గెలుపు కోసం అర్ధరాత్రి వరకు ప్రచారం నిర్వహించానని సీఎం దృష్టికి తీసుకువచ్చానని, వారికి అన్ని రకాలుగా వెన్ను దన్నుగా ఉండి 11 మంది సర్పంచులను గెలిపించానని తెలిపారు. కరీంనగర్ నగరంతో పాటు కరీంనగర్ రూరల్, కొత్తపెల్లి మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రౌండ్లో ఉండి వర్క్ చేస్తున్నానని ముఖ్యమంత్రికి వివరించారు. సర్పంచుల గెలుపులో కీలక పాత్ర పోషించిన రాజేందర్రావును ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. రాజేందర్ రావు పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో కరీంనగర్ నగర పాలక సంస్థ పై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయడం లక్ష్యంగా పనిచేయాలని రాజేందర్ రావుకు ముఖ్యమంత్రి సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మేయర్ పీఠం దక్కించుకునేలా క్రియాశీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చెప్పారని రాజేందర్రావు పేర్కొన్నారు. నూతన సంవత్సరం వేళ కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు సర్పంచ్ ఎన్నికల్లో 11 మందినీ గెలిపించడంపై సీఎం రేవంత్ రెడ్డి వెన్నుతట్టి ప్రోత్సహించి సంతోషం వ్యక్తం చేశారని రాజేంద్ర రావు అన్నారు

## ట్రాన్స్ జెండర్ పర్సన్స్ స్వయం ఉపాధి పథకం క్రింద సబ్సిడీ రుణాల దరఖాస్తుల స్వీకరణ



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లాలోని ట్రాన్స్ జెండర్స్ కి ఆర్థిక పునరావాస పథకం కింద ఒక్కొక్క యూనిట్ కి 75,000/– చొప్పున మొత్తం 8 యూనిట్ లకు 100% సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి స్వర?లత లేనినా తెలిపారు. కావున జిల్లాలోని అర్హులైన ట్రాన్స్ జెండర్స్ పర్సన్స్ వెబ్ సైట్ నుండి దరఖాస్తు ఫారం డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత అన్ని ధ ృవ పత్రాలతో దరఖాస్తునీ కింద తెలిపిన ధ్రువపత్రాలతో ఈ నెల 13 వ తారీఖు లోపు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళలు, పిల్లలు, దివ్యాంగుల వయోవ ృద్ధుల, మరియు ట్రాన్స్ జెండర్స్ శాఖ, కలెక్టరేట్ కాంప్లెక్స్ , రూమ్ నెంబర్ %+%– 1 నందు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి స్వరలత లేనినా పత్రిక ప్రకటన ద్వారా తెలియ చేస్తున్నారు. వివరాలకు 6301981960, 8331 006010 నంబర్లను సంప్రదించగలరు. అర్హతలు:
1. సదరు ట్రాన్స్ జెండర్ వ్యక్తికి సంబంధిత కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ జారీ చేసిన గుర్తింపు పత్రం మరియు గుర్తింపు కార్డు ఉండాలి. 2. వయస్సు 18 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. 3. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో రూ. 1.50 లక్షలు మరియు పట్టణ ప్రాంతాలలో రూ. 2.00 లక్షలకు మించకూడదు. 4. అభ్యర్థులు గత (5) సంవత్సరాలలో వికలాంగుల సంక్షేమ శాఖ నుండి గానీ, మరే ఇతర శాఖ నుండి గానీ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి గానీ సబ్సిడీని పొంది ఉండకూడదు. 5. ఒక కుటుంబానికి (5) సంవత్సరాలలో కేవలం ఒక స్వయం ఉపాధి పథకానికి మాత్రమే పరిమితం చేయబడుతుంది. 6. ఈ పథకాన్ని పొందిన లబ్దిదారులు తదుపరి (5) సంవత్సరాల వరకు అటువంటి పథకం కింద ఏ ప్రయోజనానికి అర్హులు కారు. 7. సాంకేతిక అర్హతలు ఉన్న మరియు/లేదా సంబంధిత కార్యకలాపంలో గణనీయమైన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 8. ఏదైనా యూనిట్ కోసం శిక్షణ పొందిన అభ్యర్థికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.
9. విద్యార్హత పత్రములు ఏవైనా మరియు (02) పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు

## బిలీఫ్ హాస్పిటల్ ఎం.డి ఎం. రమా జ్యోతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తీగలబంజర ప్రజాప్రతినిధులు





చర్చ: వైరా ,కొణిజర్ల :నూతన సంవత్సరం సందర్భంగా తీగలబంజర గ్రామ నూతన సర్పంచ్ నూనావత్ శ్రీను మరియు ఉప సర్పంచ్ లెనిన్ బాబు గారు ఈరోజు బిలీఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శ్రీమతి ఎం. రమా జ్యోతి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోట్ల శ్రీను మరియు కొణిజర్ల మాజీ జెడ్పీటీసీ పోట్ల కవిత గారు పాల్గొని, రమా జ్యోతి గారితో కలిసి పలు అభివ ృద్ధి మరియు సేవా కార్యక్రమాలపై చర్చించారు. లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వారు ఈ సందర్భంగా కొనియాడారు.
నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్లకు రమా జ్యోతి గారు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవలో చురుగ్గా ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు సోమ శేఖర్, ఉప్పు ఎల్లప్ప, రాము, ఏడు కొండలు,
నానక, నాగ,పోట్ల నరసింహ రావు, వీరా చారి, నాగ చారి, మోసిన్, షబ్బు, అబ్దుల్, నసీర్,పాషా, ఫయాజ్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

నిజాలు నిర్భయంగా చెప్పే
# చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
జనవరి 02, 2026



## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన... ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:2026 నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌ను ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి నూతన సంవత్సర క్యాలెండర్, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి, తిరుమలలో మొక్కల ఆవశ్యకతపై నైనిక రజువా చేసిన ప్రచార దృశ్యాలను చూసిన కలెక్టర్ అభినందనలు తెలిపారు. ప్రకృతి పరిరక్షణపై చూపుతున్న ఆసక్తిని ప్రశంసిస్తూ కలెక్టర్ "వెరీ గుడ్" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నైనిక తల్లిదండ్రులు దశరథ్ రజువా, ఝాన్సీ రాణితోపాటు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆమె చూపు సజీవం నేత్రాలను దానం చేసి విషాదంలో ను మానవత్వం చాటుకున్న కుటుంబసభ్యులు

- **అభినందించిన లయన్స్ క్లబ్, సదాశయ ఫౌండేషన్**



చర్చ,గోదావరిఖని:గోదావరిఖని స్వతంత్ర చౌక్‌లో నివాసం ఉంటున్న సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు, ప్రముఖ వ్యాపారవేత్త బుర్ర రమణయ్య భార్య కౌసల్య (64) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషాదంలోనూ మానవత్వం చాటారు వారి కుటుంబ సభ్యులు. భార్యను కోల్పోయిన దుఃఖంలోనూ మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించాలనే మహత్తర నిర?యం తీసుకుని, కౌసల్య కార్నియాలను దానం చేసేందుకు భర్త రమణయ్యతో పాటు కుమారులు శ్రీకాంత్, బాలాజీ, కుమార్తెలు శ్రీలక్ష్మీ, లావణ్య ముందుకు వచ్చారు. రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో కౌసల్య కార్నియాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంక్ కు తరలించారు. నేత్రదాత కుటుంబాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేంద్రకుమార్, రీజియన్ ఛైర్మెన్ కజాంపురం రాజేందర్, జీఎంటీ బంక రామస్వామి, పిడిజి ముద్దసాని ప్రమోద్‌కుమార్ రెడ్డి,జోన్ ఛైర్మెన్ పి. మల్లికార్జున్, సీనియర్ లయన్స్ సభ్యులు గంగాధర్, తిలక్ చక్రవర్తి, బీసీగోపాల్ త్రివేది, అన్నపూర? త్రివేది, పెషాలి చక్రవర్తి, ఆకుతోట సత్యనారాయణ, రంగమ్మ తదితరులు అభినందించారు. నేత్రదాతకు జోహార్లు అర్పించారు. అలాగే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృషా?రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, వాసు తదితరులు వారి ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబానికి సానుభూతిని తెలిపారు. కార్నియాలు దానం చేసిన కుటుంబం స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు.

## హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత మహోత్సవాలు



చర్చ:- హుస్నాబాద్:రోడ్డు భద్రత మాసోత్సవాలు గురువారం రోజున హుస్నాబాద్ డిపో నందు రోడ్డు భద్రత మహోత్సవాలు ప్రారంభోత్సవ కార్యక్రమం హుస్నాబాద్ డిపో మేనేజర్ వెంకన్న ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుస్నాబాద్ ఎం.వి.ఐ హాజరైనారు. ఎం వి ఐ మాట్లాడుతూ డ్రైవర్ల అందరూ ప్రయాణికులందరినీ సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఈ యొక్క వింటర్ సీజన్లో జాగ్రత్తగా పొగ మంచును గమనిస్తూ ఎదుటి వాహనాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలని, అలాగే సెలోఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, పాలచర్లను గమనిస్తూ బస్సులను పాలని, డ్యూటీకి డ్యూటీకి మధ్యలో సరైనటువంటి రెస్ట్ తీసుకోవాలని సూచించడం జరిగింది, అనంతరం ప్రమాద రహిత సీనియర్ డ్రైవర్లకు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ మురళీ, గ్యారేజ్ సూపర్వైజర్ పోచయ్య, టిఐ 3 తిరుపతి ,డిపో ఏ డి సి, లు మహేందర్, రాజిరెడ్డి, మోహన్, స్వామి, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్ కండక్టర్లు ,మెకానిక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పదవి విరమణ చేసిన ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్ రాములు



చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ ఆర్టీసీ బస్ డిపో కీ చెందిన ఉత్తమ డ్రైవర్ మచ్చ రాములు పదవి విరమణ చేసిన సందర్భంగా కోహెడ మండల కేంద్రంలో...
భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు ఈరోజు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ....ఆర్టీసీ డ్రైవర్ వృత్తి కత్తి మీద సాము లాంటిది అన్నారు. వృత్తినీ సేవగా భావించి ప్రయాణికుల భద్రతకు జవాబు దారిగా ఉంటూ వారి గమ్యాలకు చేర్చడం చాలా గొప్ప విషయం అని రాములు గత ముప్పై ఉద్యోగంలో ఏళ్లుగా ఎలాంటి మచ్చ లేని డ్రైవర్ గా మన మచ్చ రాములు అని అన్నారు. పదవి విరమణ సందర్భంగా వారు, వారి కుటుంబ సభ్యులతో శేష జీవితం గడపాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో కోహెడ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కాందాల వెంకటేష్ గౌడ్,వార్డు సభ్యులు జాలిగాం బాలరాజు,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ సీనియర్ నాయకులు మహమ్మద్ జాకీర్, పోతు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## రామగుండం నగరపాలక సంస్థ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల



చర్చ,గోదావరిఖని:కార్పొరేషన్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఓటర్ల ముసాయిదా జాబితాను అడిషనల్ కలెక్టర్ (స్థానికసంస్థలు) ,రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె. అరుణశ్రీ విడుదల చేశారు. వీటిపై అభ్యంతరాలు, సూచనలు, సలహాలు ఈనెల 5 వరకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ మారుతి ప్రసాద్, సెక్రెటరీ ఉమామహేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీహరి, టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ ఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో ఘనంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పుట్టినరోజు వేడుకలు



చర్చ : వైరా :వైరా లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ జన్మదిన వేడుకలను పట్టణ నాయకులు వీరం శెట్టి సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆస్ట్రేలియాలో ఉన్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వాట్సప్ వీడియో కాల్ లో శుభాకాంక్షలు తెలపడం జరి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు పాల్గొన్నారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ...ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నిస్వార్థ కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో అతను సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తున్నారు వారు ఇలానే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సేవలో ఎప్పుడు ముందుండాలని వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మనసూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు... ఈ కార్యక్రమంలో రాంపూడి రోశయ్య, పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, పణితి శ్రీను, నారపునేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి, గొల్లపూడి కృషా?రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవీ నాగేశ్వరరావు, పెద్దపోలు లక్ష్మయ్య, బొర్రా గోవిందరావు, పువ్వాళ్ళ రాము, కొల్లి రమేష్, ఆది ఆనందరావు, కర్నాటి హనుమంతరావు, పోటు మధు, వాడపల్లి రామారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, కొమరనేని కిరణ్, చెరుకూరి కిరణ్, తోటకూర గోపి, ఏదునూరి శ్రీను (బుజ్జి), షేక్ ఖమ్మం మీరా, షేక్ బీబా తోటకూర వీరబాబు, రేచర్ల వెంకటేష్, వాంకుడొతు భిక్యా, షేక్ పందు, నరవనేని బుజ్జి, తడికమళ్ళ నాగేశ్వరావు, కంభంపాటి సత్యనారాయణ, కర్లకంటి రాజా, సత్తెనపల్లి నరసింహారావు, తోటకూర నాగరాజు, చీమల రాకేష్, పాల్గొన్నారు....

## ఏటూరునాగారంలో మిన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

**- రంగురంగుల ముగ్గులు, గ్రీటింగ్ కార్డ్స్‌తో చిన్నారుల సందడి**







ములుగు బ్యూరో చర్చ జనవరి 01 (ఏటూరునాగారం) :ఏటూరునాగారం, మండల కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. 2026 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ స్థానిక ప్రజలు, చిన్నారులు వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. ముగ్గులతో స్వాగతం:ప్రతి ఇంటి ముంగిట మహిళలు, యువతులు రంగురంగుల ముగ్గులు వేసి 'హ్యాపీ న్యూ ఇయర్ 2026' అంటూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. రంగులతో తీర్చిదిద్దిన ఈ ముగ్గులు వీధులన్నింటికీ కొత్త కళను తీసుకువచ్చాయి.
చిన్నారుల సందడిముఖ్యంగా చిన్నారులు స్వయంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్ పంచుకుంటూ, నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్నేహితులకు, పెద్దలకు శుభాకాంక్షలు తెలుపుతూ చిన్నారులు చేసిన సందడి పండుగ వాతావరణాన్ని తలపించింది. మండల వ్యాప్తంగా ప్రజలు ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ నూతన సంవత్సర ఆనందాన్ని పంచుకున్నారు.

## అరైవ్ అలైవ్ ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

**రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వెల్లడి.**



చర్చ,గోదావరిఖని:ఈ నెల 1 నుండి 31 తేది వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా,రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్%--%అలైవ్' పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెరగాలని తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్,సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



చర్చ,గోదావరిఖని:నూతన సంవత్సర సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రతి డివిజన్ లొ కేకులు కట్ చేస్తూ వ్యాపారస్తులకు, విద్యార్థులకు, యువకులకు, మహిళలకు, మేధావులకు, గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత ప్రజలకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా స్థానిక 39వ డివిజన్ శివాజీ నగర్ రీగల్ షుమార్ట్ వద్ద కేక్ కట్ చేసి అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన చౌరస్తాలో కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వం నుండి అనేక నిధులు తీసుకువస్తూ ఈ ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతూ రూ.1000 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బొంతల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, దీటి బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, నాయిని ఓదెలు యాదవ్, ఉమా సాంబమూర్తి, చుక్కల శ్రీనివాస్, సౌమ్య రైస్ డిపో శ్రీనివాస్, యాకూబ్, శివ, విజయ్, గుడికందుల రవి, సమ్మెట స్వప్న, రమేష్, తోపాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ప్రతి ఇంట నూతన సంవత్సర స్వాగత ముగ్గులు**





చర్చ : వైరా : వైరా పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండే దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ప్రతి ఇంటి ముందు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వివిధ రంగులతో ముగ్గులు వేశారు. ఈ నూతన సంవత్సరం పాడి పంటలతో అన్ని కుటుంబాల్లో నూతన ఉత్సాహంతో వెల్లివిరియాలని అందరి జీవితాల్లో సుఖశాంతులు కలగాలని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలు అభిషేకాలు వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు అనంతరం గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదములు స్వీకరించి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియజేసుకున్నారు

## నూతన సంవత్సరం సందర్భంగా పెద్దమ్మతల్లి, అయ్యప్పస్వామి దేవాలయాలలో పూజలు చేసిన

- **రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ చైర్మన్ కొత్వాల**



చర్చ, పాల్వంచ :2026 నూతన సంవత్సరం సందర్భంగా పాల్వంచ మండల పరిధి జగన్నాధపురంలోని పెద్దమ్మతల్లి దేవాలయం, పాల్వంచలోని అయ్యప్పస్వామి దేవాలయాలలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావు పూజలు చేశారు. అయ్యప్పస్వామి దేవాలయంలో పూజారి బృందావనం నరసింహమూర్తి ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, పెద్దమ్మతల్లిగుడి డైరెక్టర్ చౌగాని పాపారావు, అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ సభ్యులు మేడిద సంతోష్ గౌడ్, బందెల శ్రీనివాస్, కొత్వాల శివేంద్ర వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## 2026 ఆకృతిలో మానేరు విద్యార్థులు






చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- కరీంనగర్ నగరంలోని మానేరు పాఠశాలకు చెందిన విద్యార్థులు 2025 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతూ 2026 ఆకృతినీ వినూత్న తరహాలో చేసి ఆకట్టుకున్నారు. సుమారు పాఠశాలకు చెందిన 300 మంది ప్రైమరీ విద్యార్థులు బ్లూ, గ్రీన్, రెడ్, ఎల్లో రంగుల్లో ఆకృతి చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 2026 సంవత్సరంలో విద్యార్థులు నూతన ఉత్తేజంతో విద్యను అభ్యసించి ఉన్న స్థాయిలో నిలువాలని విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి ఆకాంక్షించారు. అనంతరం ఆయన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యా సంస్థల డైరెక్టర్లు కడారి సునీత రెడ్డి, కడారీ కృషా?ఽడ్డితో పాటు ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫాస్టర్ డా. సుబ్బలక్ష్మి కి ఘనసన్మానం



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:సర్వజ్ఞాని ప్రార్ధన మందిరం నిర్వాహకురాలు ఫాస్టర్ డా. కె. సుబ్బలక్ష్మి ని ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరం వేడుకలలో బాగంగా, గొల్లగూడెంలోని సర్వజ్ఞాని ప్రార్ధనా మందిరంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు సుగుణారావు మాట్లాడుతూ... క్యాన్సర్, ఇతరవ్యాధులకు కారణమయ్యే ప్లాస్టిక్ ను వాడకూడదని, సంస్థ వ్యవస్థాపకులు, ప్రకృతి కవి జయరాజు ఇచ్చిన పిలుపునందుకుని , చర్చ్ లో నెలకు రెండు సార్లు అన్నదానం స్టీల్ ప్లేట్స్, గ్లాసులలోనే చేస్తూ, సభ్యులకు ప్రకృతిపై అవగాహనను కల్పిస్తున్న సుబ్బలక్ష్మి ని ఆశ్రమం తరపున ఎంపిక చేశామన్నారు. ఆమె గత 10 నెలలుగా ఆచరిస్తూ, ప్లాస్టిక్ పై ప్రజలకు అవగాహనను కల్పిసున్నారని తెలిపారు. ఆమె మాట విని అందరూ స్టీల్ పాత్రలనే వాడుతున్నారన్నారు.
ఈ సందర్భంగా ఆమెకు మొక్కను అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి, ఆశ్రమ మెమంటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, బి.శివకుమార్, నాగేశ్వరరావు,అనిల్, సత్తిబాబు, విశ్వేశ్వరీ, శ్రీనివాస్, సౌందర్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు

# ఆ బిల్లులు వెంటనే విడుదల చేయాలి: ఎంపీ రఘునందన్

**సిద్దిపేట, జనవరి1 :** పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. ఇవాళ(గురువారం) అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ప్లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు ఎంపీ రఘునందన్ రావు. మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని



భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు. మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశించారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు – మన బడి' నిధులేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# చైనా వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించాలి : ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ



**హైదరాబాద్:** భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ వ్యాఖ్యలపై ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు.చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు. ఇండోపాక్ సమరాన్ని మధ్యవర్తిత్వం ద్వారా ఆపినట్లు చైనా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఆ వ్యాఖ్యలను ఖండించాలని, మూడవ దేశం జోక్యం చేసుకోలేదన్న విషయాన్ని చెప్పాలని ఓవైసీ కోరారు.

# రాజధానిలో మరో కొత్త జిల్లా - రంగారెడ్డి

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన విధంగానే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు, జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. గ్రేటర్ హైదరాబాద్? పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి.గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మార్చిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్లుగా సమాచారం. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల బౌండరీలను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని తెలిసింది. నూతనంగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఓ కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిసింది. వీటికి సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్లు సమాచారం.

హైదరాబాద్ జిల్లాలో మార్పులు, చేర్పులు : హైదరాబాద్ జిల్లాలో పలు మార్పులు చేర్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుతం ఈ జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నట్లుగా తెలుస్తోంది. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని మల్కాజ్?గిరి ప్రాంతంలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలు ప్రస్తుతం ఉండగా, ఇకపై రాజేంద్రనగర్,




శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్ఎంసీ(గ్రేటర్ హైదరాబాదా మున్సిపల్ కార్పొరేషన్) పరిధి ఎంత వరకు ఉంటుందో అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానున్నట్లుగా తెలుస్తోంది.

అబ్దుల్లాపూర్‌మెట్ మండలంపై నిర్ణయం పెండింగ్ : మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో విస్తరించి ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో జిల్లా అంతవరకు విస్తరించనున్నట్లుగా తెలుస్తోంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని హయత్‌నగర్, సరూర్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్(హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా అది జీహెచ్ఎంసీ పరిధి దాటి ఉండడం వల్ల ఈ మండలంపై ఇంకా నిర?యం తీసుకోలేదు.

రంగారెడ్డి పరిధిలో మార్పులు : రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో పలు ఐటీ కంపెనీలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడం వల్ల అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నట్లుగా సమాచారం. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లుగా తెలుస్తోంది. జనగణన(సెన్సస్)–2027లో భాగంగా వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు దేశవ్యాప్తంగా హౌసింగ్ సెన్సస్ నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది జనవరి చివరలోపు పునర్విభజన ప్రక్రియను చేపట్టనున్నామని సీనియర్ ఐఏఎస్ అధికారి ఒకరు వెల్లడించారు.జీహెచ్ఎంసీలో 27 పట్టణ స్థానిక సంస్థలు : హైదరాబాద్ మహానగరం బృహత్? నగరంగా మారిందనే విషయం తెలిసిందే. ఈ జీహెచ్?ఎంసీ విస్తరణ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం వారం రోజుల వ్యవధిలోనే మొత్తం తంతు పూర్తి చేసింది. ఔటర్? రింగ్? రోడ్డును(ఓఆర్?ఆర్?) ఆనుకొని ఉన్న 20 పురపాలక సంఘాలు, 7 నగరపాలక సంస్థలను జీహెచ్?ఎంసీలో(గ్రేటర్? హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్?) విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో హైదరాబాద్? మహానగర సరిహద్దులు అనేవి ఔటర్? రింగ్? రోడ్డు వరకు విస్తరించాయి.

# ఇన్సిడెంట్, యాక్సిడెంట్ ఫ్రీ న్యూ ఇయర్

**సూర్యాపేట టౌన్, జనవరి 01 :** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 2026 నూతన సంవత్సర వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఇన్సిడెంట్ ఫ్రీ/ యాక్సిడెంట్ ఫ్రీ గా ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ కె.నరసింహ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా పోలీసుల ముందస్తు పకడ్బందీ ప్రణాళికలు, నిరంతర నిఘా, క్షేత్రస్థాయి సమన్వయంతో అమలు చేసిన భద్రతా చర్యల ఫలితంగా నూతన సంవత్సర వేడుకలు




సజావుగా సాగినట్లు వివరించారు. కట్టుదిట్టంగా నిబంధనలు అమలు చేసి ప్రజలు సురక్షితంగా వేడుకలు జరుపుకునేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అనుకోని సంఘటనలు జరగకుండా 2025 డిసెంబర్ 31 రాత్రి నుంచి 2026 జనవరి 1 ఉదయం వరకు పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడిపిన 140 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన 496 వాహనాలపై జరిమానా, కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లా పోలీసుల విస్తృత ప్రణాళికల కారణంగా ఈ నూతన సంవత్సర వేడుకల్లో ఎక్కడా ప్రమాదాలు, గొడవలు జరగలేదన్నారు. ప్రజా భద్రతా దృష్ట్యా రోడ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రమాదకరమైన చర్యలకు దూరంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఎంత చెప్పినా, తీరు మార్చుకోని నగర వాసులు

**హైదరాబాద్ :** కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో మద్యం తాగి వాహనాలతో రోడ్ల పైకి వస్తే.. కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ ముందే మాస్ వార్నింగ్ ఇచ్చారు. నగరంలోని వందకు పైగా ప్రాంతాల్లో డిసెంబర్ 31న రాత్రి ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేస్తామని చెప్పారు. మద్యం తాగి పట్టుబడితే భారీ జరిమానాతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని.. జైలు శిక్ష కూడా విధిస్తామని హెచ్చరించారు. పోలీసులు ఇంత గట్టిగా చెప్పినా. కొందరు నగరవాసులు తీరు మార్చుకోలేదు. డిసెంబర్ 31 అర్ధరాత్రి ఫుల్లుగా తాగి వాహనాలతో రోడ్డెక్కారు. పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో ఒక్కరోజులోనే రికార్డు స్థాయిలో మందుబాబులు పట్టుబడ్డారు.కొత్త సంవత్సర వేడుకల వేళ హైదరాబాద్‌లో డ్రంకన్ డ్రైవ్ ఘటనలు రికార్డు స్థాయికి చేరాయి. పోలీసులు చేసిన ప్రత్యేక తనిఖీల్లో పెద్ద సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు. ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే దాదాపు 1200 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారంటేనే



అర్థం చేసుకోవచ్చు.. పోలీసుల ఆంక్షలు ఎంతలా బేఖాతరు చేశారో. డిసెంబర్ 31 రాత్రి నుంచి జనవరి 1 తెల్లవారుజామున వరకు నగరవ్యాప్తంగా ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ టెస్టులు కొనసాగాయి. కాగా, హైదరాబాద్ మాత్రమే కాకుండా జిల్లాల్లోనూ పోలీసులు డ్రంకన్ డ్రైవ్ టెస్టులు చేశారు. పోలీసులు ఎన్ని హెచ్చరికలు చేసినా లెక్కచేయకుండా మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కాగా, ఫుల్లుగా మద్యం తాగి కొన్ని ప్రాంతాల్లో మందు బాబుల న్యూసెన్స్ చేశారని తెలుస్తోంది. పోలీసులకే సవాలుగా వారి యవ్వారం మారిందని తెలిసింది. నాంపల్లి, వనస్థలిపురం వంటి ప్రాంతాల్లో మద్యం మత్తులో కొందరు హల్‌చల్ చేయడంతో.. పరిస్థితి కాస్త ఉద్రిక్తంగా మారిందని సమాచారం. వనస్థలిపురంలో ఓ వ్యక్తిని డ్రంకన్ డ్రైవ్ టెస్ట్ చేయగా.. కానిస్టేబుల్ తనను ఎందుకు కొట్టాడని రోడ్డుపై పడుకుని హల్‌చల్ చేశాడు. పోలీసులు వచ్చేలోగా అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇలాగే న్యూసెన్స్ సృష్టించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది.మరోవైపు కొత్త సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31 అర్ధరాత్రి తెలంగాణ సచివాలయం, చార్మినార్, కేబీఆర్ పార్కు, మెహిదీపట్నంలో.. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ కేక్ కట్ చేశారు. నగర ప్రజలు, పోలీసులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల భద్రతే తమకు ప్రాధాన్యమని, నేర రహిత నగరమే లక్ష్యమని సజ్జనార్ చెప్పారు

# జినుకుంట్ల లింగయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తి

**నల్లగొండ సిటీ, జనవరి 01 :** నిరంతరం పేదల సమస్యలపై పోరాడుతూ కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ జినుకుంట్ల లింగయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నల్లగొండ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకుడు నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. గురువారం కనగల్లు మండలం ధర్వేశిపురంలో అమరజీవి జినుకుంట్ల లింగయ్య స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈ



సందర్భంగా జరిగిన సభలో నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ.. చిన్ననాటి నుండి ఎర్రజెండా చేతబట్టి గ్రామాల్లో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నడిపిన వీరుడు లింగయ్య అని కొనియాడారు. వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచాలని, దున్నేవాడికే భూమి, గీసే వాడికి చెట్టు ఉండాలనే నినాదంతో కల్లుగీత కార్మికుల హక్కుల కోసం గ్రామాల్లో సొసైటీలు ఏర్పాటు చేసి హరాజు వేలం పాటలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపారన్నారు. అదేవిధంగా గ్రామానికి సర్పంచ్‌గా ఎన్నికై ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆయన నడిపిన పోరాటాల స్ఫూర్తితో నేటి యువత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.సిపిఎం మండల కార్యదర్శి కానుగు లింగస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, దండంపల్లి సత్తయ్య, కొండ అనురాధ, గీత సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ వెంకన్న, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, సిఐటియూ జిల్లా నాయకులు అవుట రవీందర్, నల్లగొండ, తిప్పర్తి మండల కార్యదర్శి మన్నె భిక్షం, నలపరాజు సైదులు, ధర్వేశిపురం గుడి చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రాయల శేఖర్, మాజీ చైర్మన్లు అలుగుబెల్లి నర్సిరెడ్డి, దీప కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చీదేటి కృషా?రెడ్డి, చర్లగౌరారం మాజీ ఉప సర్పంచ్ చింతల బహ్మయ్య, పార్టీ మండల కమిటి సభ్యులు చీదేటి బ్రహ్మానందరెడ్డి, కందుల సైదులు, ఎండీ అక్రం, ఎస్‌కే సుల్తానా, కుటుంబ సభ్యులు జినుకుంట్ల సైదులు, సునీత కృష?య్య, కళమ్మ, చెనగోని యాదగిరి, అంజమ్మ, పాలకురి పుల్లయ్య, యాదమ్మ, మట్టపల్లి పాపయ్య, అండాలు, సిరిగల రాములు, అంశమ్మ పాల్గొన్నారు.

# రూ.85 వేల కోట్లకు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు

**ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా :** పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తాజా అంచనా ప్రకారం సుమారు రూ.85 వేల కోట్లకు చేరుతుందని నీటిపారుదల శాఖ అంచనా వేసింది. 2015లో ఈ ప్రాజెక్టును రూ.35,250 కోట్ల అంచనాతో చేపట్టారు. 2023లో సవరించిన అంచనా ప్రకారం రూ.55,086 కోట్లకు చేరింది. ఈ రెండు అంచనాల వ్యయం కూడా 2015–16 నాటి ధరల ప్రకారం లెక్కగట్టిందే. దీని ప్రకారమే ఇంతవరకు చేసిన ఖర్చు పోనూ సుమారు రూ.25 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా ఇంకా మిగిలిన పనులకు తాజా అంచనా వర్తింపజేయడం, పాత పనులకు పెరిగిన ధరలను చెల్లించడం, డిస్ట్రిబ్యూటరీ పనులకు భూసేకరణ ఇలా అన్నీ ఖర్చులు కలిపి మొత్తం వ్యయం రూ.85 వేల కోట్లవుతుందని తాజాగా నీటిపారుదలశాఖ ఓ అంచనాకు వచ్చింది. మిగిలిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయకపోతే ప్రాజెక్టు వ్యయం రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసి కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వరకు పనులు పూర్తి చేసి 12.3 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించడం పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. దీనిలో భాగంగా ప్రధాన పనులను 21 ప్యాకేజీలుగా విభజించారు. ఇందులో లిఫ్టులు, రిజర్వాయర్లు,



ప్రధాన కాలువ మార్గంలో వచ్చే సొరంగాలు సైతం ఉన్నాయి. మొత్తం పనులను 21 ప్యాకేజీలుగా విభజించినా, ఉద్దండాపూర్ వరకు 18 ప్యాకేజీల పనులకు టెక్నికల్ అనుమతి ఇచ్చి టెండర్లు ఖరారు చేసి పనులు చేపట్టారు. లిఫ్టుల్లో సగం వరకు మాత్రమే పంపులు, మోటార్లను బిగించారు. మిగిలినవి అమర్చాల్సిన అవసరం ఉంది. రిజర్వాయర్లు, ప్రధాన కాలువ పనుల్లో ఎక్కువ భాగమే పూర్తయ్యాయి. 2023 డిసెంబరు వరకు రూ.26,472 కోట్లు ఖర్చు చేయగా, గత రెండేళ్లలో కాంగ్రెస్? ప్రభుత్వం రూ.5,595 కోట్లు కలిపి ఇప్పటివరకు రూ.32,067 కోట్లు వెచ్చించారు.ఇంకా ప్రారంభం కాని డిస్ట్రిబ్యూటరీల పనులు : 2016లో ఒప్పందం చేసుకున్న ప్యాకేజీల్లోనూ ఇంకా చాలా పనులు చేయాల్సిన ప్రాధాన్యత ఉంది. 18వ ప్యాకేజీలో రూ.2,665.64 కోట్లకు ఒప్పందం జరగ్గా ఇప్పటివరకు చేసిన ఖర్చు రూ.1,527 కోట్లుగానే ఉంది. పలు ప్యాకేజీల్లో 25 శాతం పనులకు ఇంకా ఖర్చు చేయాల్సి ఉంది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిస్ట్రిబ్యూటరీల టెండర్లు ఖరారు చేసినా ఇంకా వాటి పనులు ప్రారంభించలేదు. పెరిగిన ధరలు చెల్లించే నిబంధన ఉన్నందున ఈ అదనపు మొత్తమే సుమారు రూ.10 వేల కోట్ల వరకు ఉంటుందని అధికారుల అంచనా. ప్రాజెక్టు వ్యయ అంచ నాను రూ.55,086 కోట్లకు సవరించినపుడు భూసేకరణ, పునరావాసానికి రూ.3,100 కోట్లుగా చూపించారు. ఇందులో రూ.1,800 కోట్లు భూమిని సేకరించడానికి, రూ.900 కోట్లు పునరావాసం కల్పించడానికి ఖర్చు చేశారు. అంచనాలో పేర్కొన్న మొత్తంలో రూ.400 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయని 19, 20, 21 ప్యాకేజీలకు, డిస్ట్రిబ్యూటరీల పనులకు అవసరమైన 33,500 ఎకరాల భూమికి ప్రస్తుతమున్న మార్కెట్ ధర, రైతుల డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకొని చెల్లించాల్సి ఉంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# బిర్యానీ తినిఒకరి మృతి 15 మంది పరిస్థితి విషమం

**హైదరాబాద్:** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానీనగర్‌లో నూతన సంవత్సర వేడుకలు పెను విషాదంగా మారాయి. 2026 కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ బుధవారం రాత్రి స్థానికంగా ఉండే 17 మంది స్నేహితులు, బంధువులు కలిసి ఒక బృందంగా వేడుకలు జరుపుకున్నారు. అయితే, ఈ ఆనందం కాసేపట్లోనే ఆవిరైపోయింది. బుధవారం రాత్రి ఏర్పాటు చేసుకున్న ఈ వేడుకల్లో అందరూ కలిసి మద్యం సేవించి, అనంతరం చికెన్ బిర్యానీ తిన్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఒకరి తర్వాత ఒకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కడుపునొప్పి, తలతిరగడం వంటి లక్షణాలతో వారంతా అపస్మారక స్థితికి చేరుకున్నారు.మొత్తం 17 మందిలో 16 మంది తీవ్రంగా అస్వస్థతకు గురికాగా.. వీరిలో పాండు (53) అనే వ్యక్తి ఆసుపత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన 15 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వారిని తక్షణమే సూరారంలోని నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించారు.



ప్రస్తుతం వారంతా ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ఈ ప్రమాదానికి ప్రధాన కారణం ఏమిటనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇది 'ఫుడ్ పాయిజనింగ్' లేదా 'కల్తీ మద్యం' వల్ల జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. వారు తిన్న బిర్యానీ ఎక్కడ నుంచి తెచ్చారు? అందులో వాడిన పదార్థాలు పాడైపోయాయా? లేక వారు సేవించిన మద్యం కల్తీదా? అనే కోణంలో జగద్గిరిగుట్ట పోలీసులు విచారణ చేపట్టారు. క్లూస్ టీం సభ్యులు ఘటనా స్థలం నుంచి ఆహారం మరియు మద్యం నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.ఒకేసారి 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లడం, ఒకరు మృతి చెందడంతో భవానీనగర్ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. నూతన సంవత్సర ఆరంభంలోనే ఇలాంటి ఘటన జరగడం పట్ల స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి వద్ద బాధితుల బంధువుల రోదనలు మిన్నంటాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాధితుల రక్త నమూనాల నివేదిక వస్తేనేఈ విషాదానికి అసలు కారణం తెలుస్తుందని వైద్యులు వెల్లడించారు.

# న్యూఇయర్ వేళ అధికారులు వినూత్న కార్యక్రమం


**వరంగల్, జనవరి1:** నూతన సంవత్సర వేడుకలను హనుమకొండ కలెక్టరేట్‌లో ( ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ఒకరికొకరూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం అవినీతి నిర్మూలన కోసం జ్వాలా స్వఛ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లో జరిగిన వినూత్న కార్యక్రమంలో అధికారులు పాలుపంచుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వాధికారులతో అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.హన్మకొండ కలెక్టరేట్‌లో అవినీతికి వ్యతిరేకంగా ప్రభుత్వాధికారుల సంతకాలు సేకరించారు. అవినీతికి వ్యతిరేకంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీశ్ తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహశబరీశ్ మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అధికారులకు ప్రభుత్వం సరిపడా వేతనం ఇస్తోందని తెలిపారు. అధికారులు మంచి జీతంతో జీవితం గడపాలని సూచించారు. సుంకరి ప్రశాంత్ దేశాభివృద్ధికి ప్రథమ శత్రువు ప్రభుత్వాధికారుల అవినీతినేనని జ్వాలా స్వఛ్ఛంద సంస్థ నిర్వాహకుడు ప్రశాంత్ తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అవినీతి పెరుగుతునే ఉందని చెప్పుకొచ్చారు. ప్రజలు, అధికారులు, ప్రభుత్వం అవినీతి అంతం కోసం కలిసిరావాలని ప్రశాంత్

# రైతులపై వైసీపీ నాయకుడి దౌర్జన్యం - ఇద్దరికి గాయాలు




**యల్లనూరు(అనంతపురం):** మండలంలోని తిమ్మంపల్లిలో రామచంద్రారెడ్డి, సతీష్?రెడ్డి అనే రైతులపై వైసీపీకి చెందిన మల్లారెడ్డి, అతడి కుమారులు దాడి చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. సతీష్?రెడ్డికి చెందిన భూమిని 15 నెలల క్రితం రామచంద్రారెడ్డి కొనుగోలు చేశాడు. ఈ పొలంలో బుధవారం ఉదయం ఎక్స్‌కవేటర్ సాయంతో పనిచేస్తుండగా.. మల్లారెడ్డి, అతడి కొడుకు భరత్ కలిసి తాము కొనాలనుకున్న భూమి నువ్వెలా కొని సాగుచేస్తావు అంటూ రామచంద్రారెడ్డిపై దాడిచేశారు. ఈ విషయం తెలిసి సతీష్ రెడ్డి తోట వద్దకు రాగా మరోసారి మల్లారెడ్డి, భరత్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి కలిసి సతీష్ రెడ్డిపై దాడిచేశారు. భూమి అమ్మనందుకే తనపై దాడిచేశారని సతీష్ రెడ్డి వాపోయారు. దీనిపై యల్లనూరు పోలీస్?స్టేషన్(లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

# గోవిందనామ స్మరణతో మారుమ్రోగుతున్న తిరుమల



**తిరుమల :** శ్రీ శ్రీనివాస గోవిందా.. శ్రీ వేంకటేశా గోవిందా, గోవిందా హరి గోవిందా.. గోకుల నందా గోవిందా అంటూ భక్తుల నామస్మరణతో తిరుమల) గిరులు మారుమ్రోగుతున్నాయి. వైకుంఠ ద్వార దర్శనం తో స్మామివారిని దర్శించుకుంటే ఆ దేవదేవుడు కరుణిస్తాడన్న నమ్మకంతో భక్తులు వైకుంఠపురానికి చేరుకుంటున్నారు. నిన్న స్వామివారిని 70,256 మంది భక్తులు దర్శించుకోగా 25,102 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4.79 కోట్లు ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వివరించారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.1.23 కోట్లు స్వాహా

**ప్రకాశం, జనవరి 1:** సైబర్ నేరగాళ్ల మోసాలకు అంతేలేకుండా పోతోంది. వివిధ రకాలుగా



**అమరావతి, జనవరి1 :** మోసాలకు పాల్పడుతూ ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులను కాజేస్తున్నారు. అందులో ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ ప్రజలను తీవ్రంగా వణికిస్తోంది. నేరాల్లో చిక్కుకున్నారని, అరెస్ట్ చేయబోతున్నామని ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు. వారి మాటలు నమ్మి కోట్లల్లో డబ్బులు పోగోట్టుకున్న వారు అనేక మంది ఉన్నారు. తాజాగా ఇదే మోసంతో ఓ రిటైర్ట్ బ్యాంక్ ఉద్యోగి నుంచి కోట్లు కొట్టేశారు కేటుగాళ్లు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఒత్తిడి తీసుకురావడంతో సద రు రిటైర్డ్ ఉద్యోగి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాల్లోకి వెళితే.. సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి నాగేశ్వరరావు కోటి 23 లక్షలు పోగొట్టుకున్నారు. నాగేశ్వరరావు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పని చేసి రిటైర్డ్ అయ్యారు. ఈ క్రమంలో నగదు హవాలా చేశావంటూ నాగేశ్వరరావును కేటుగాళ్లు బెదిరించారు. వారం రోజుల పాటు డిజిటల్ అరెస్ట్ పేరుతో నాగేశ్వరరావును రానివ్వకుండా బెదిరింపులకు పాల్ప డ్డారు. ఆయన నుంచి దాదాపు రూ. 1.23 కోట్ల నగదును వసూలు చేశారు. సైబర్ నేరగాళ్ళ ఒత్తిడి తట్టుకోలేక రిటైర్డ్ ఉద్యోగి మానసికంగా ఇబ్బంది పడ్డారు. చివరకు సైబర్ నేరగాళ్ల మోసం అర్థంకి పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మెల్యే సంచలన కామెంట్స్ వైసీపీ నేతల కంటే మావోయిస్టులే నయం

### - కంపెనీల యాజమానులు, కాంట్రాక్టర్లకు బెదిరింపులా?: కళా వెంకట్రావు



**విజయనగరం:** 'వైసీపీ నేతల కంటే మావోయిస్టులే నయం. వారు సిద్ధాంతం కోసం పోరాడితే, వైసీపీ నాయకులకు సిద్ధాంతమే లేదు. కేవలం బెదిరింపులకు పాల్పడడమే వారి లక్ష్యం' అని టీడీపీ సీనియర్ నేత, చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు ధ్వజమెత్తారు. విజయనగరం జడ్పీ అతిథి గ ృహంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణపై నిప్పులు చెరిగారు. పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలల నిర్మాణ, నిర్వహణకు ముందుకు వచ్చిన వారిని, అభివ ృద్ధి పనులు చేయడానికి ఆసక్తి చూపుతున్న కాంట్రాక్టర్లను బెదిరిస్తూ రాజ్యాంగేతర శక్తులుగా తయారయ్యారని మండిపడ్డారు.

# ఏపీ ప్రజలకు రెవెన్యూ శాఖ న్యూఇయర్ గిఫ్ట్

**అమరావతి, జనవరి 1:** రాష్ట్ర ప్రజలకు రెవెన్యూ శాఖ అదిరిపోయే న్యూ ఇయర్ గిఫ్ట్ ఇచ్చింది. భూయాజమానులకు ఊరటనిచ్చేలా 22ఏ జాబితా నుంచి కొన్ని రకాల భూములను తొలగిస్తూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంతకం చేశారు. ఐదు రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగిస్తూ కొత్త సంవత్సరంలో మంత్రి తొలి సంతకం చేశారు. మిగిలిన నాలుగు రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర?యం తీసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర?యం ప్రకారం ప్రైవేట్ భూములను 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగించనున్నారు. ప్రైవేటు పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సుమోటోగా తొలగించాల్సి ఉంటుంది. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధిత పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలని ప్రభుత్వం ఆదేశించింది. అలాగే స్వాంత్రత్య సమర యోధుల భూములను, రాజకీయ బాధితులకు కేటాయించిన భూములను కూడా 22ఏ నుండి తొలగించనున్నారు. భూ కేటాయింపుల




కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ ఒక్కటే సరిపోతుందని సర్కార్ స్పష్టం చేసింది. అదే విధంగా 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఏ లాంటి పాత రెవెన్యూ రికార్డులు ఉన్నా, ఎసైన్మెంట్ రిజిస్టర్లు, డీఆర్ దస్త్రాలు ఉన్నా చాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రసాద్ స్పష్టం చేశారు. రికార్డ్ ఆఫ్ హెూల్డింగ్స్, రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఏదోకటి సరిపోతుందని.. 8ఏ రిజిస్టర్లు, డికెటీ పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా ఒకటే అని తెలియజేసింది. దాదాపు 8 రకాల ప్రతాల్లో ఏ ఒక్కటి ఉన్నా 22ఏ నుంచి తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు. ఇంకా అదనంగా పత్రాలు కావాలని భూ యాజమానులను తిప్పుకోకూడదని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం బహుమతిగా భూయజమానులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. రైతులకు, భూయాజమానుల హక్కులు రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్న మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# సంస్కరణల పథంలో అభివృద్ధి రథం:పవన్ కల్యాణ్

**అమరావతి, జనవరి1 :** గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివ ృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివ ృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే



తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీట వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివ ృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామ ని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ %--% వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# ఫుల్లుగా తాగేశారు రికార్డ్ సృష్టించిన మందుబాబులు

**అమరావతి, జనవరి1 :** న్యూఇయర్ వేడుకల సందర్భంగా మందుబాబులు అరుదైన రికార్డు సృష్టించారు. డిసెంబర్ 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. నిన్న ఒక్కరోజులో రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పుకొచ్చారు. ఈ విక్రయాల్లో 2,20,719 కేసుల మద్యం, 95,026 కేసుల బీరు విక్రయించినట్లు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే రూ.60 కోట్లమేర ఎక్కువగా మద్యం తాగారు లిక్కర్ ప్రియులు. గత సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రూ.112 కోట్ల విలువ కలిగిన మద్యం మాత్రమే విక్రయించారు. 2024 డిసెంబర్ 31లో 1,26,128 మద్యం కేసులు, 68,754 బీర్



కేసులు మాత్రమే అమ్మకమయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ 31న అమ్మకాలు గత సంవత్సరం కంటే గణనీయంగా పెరిగాయని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. ఈ సంవత్సరం మద్యం వినియోగం పెరుగుదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో గణనీయమైన ఆదాయం లభించిందని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. తేదీన కూడా మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయని ఏడాదితో సరిపోల్చినప్పుడు ఈ ఏడాది ప్రారంభంలో కూడా మద్యం, బీరు అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయని అధికా రులు వివరించారు. మద్యపాన సరఫరా, మార్కెట్ డిమాండ్, వినియోగదారుల సంఖ్య, వేడుకల సీజన్ వంటి అంశాలు ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నాయని తెలిపారు. ఏపీలో ఈ రకమైన రికార్డు అమ్మకాలు, ఎక్సైజ్ శాఖకు గణనీయమైన ఆదాయం అందించిందని అధికారులు పేర్కొన్నారు. కాగా, మద్యపానంపై నియంత్రణలు, వయస్సు లైసెన్సింగ్ వంటి నియమాలను కూడా ఏపీ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోందని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు.

# కేసీఆర్‌కు నచ్చితే ఎంత నచ్చకుంటే ఎంత

**నెల్లూరు, జనవరి 1:** కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని. ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురద ృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం - 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం



ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో అనేక పార్టీలు మాటలు చెబుతూ కాలం గడిపారని మండిపడ్డ మంత్రి.. కూటమి ప్రభుత్వం వర్గీకరణపై చట్టమే చేసి, అమలు చేస్తుందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 మందికి ఒకే రోజు ఉద్యోగాలు కల్పించామని.. పోలీసు శాఖలో 5747 ఖాళీలని భర్తీ చేశామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో 84 లక్షల టన్నుల చెత్తని వదిలేసి పోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఆ చెత్తంతా తొలగిస్తోందన్నారు. ప్రభుత్వం రూ.వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, రూ.3వేల కోట్లతో నూతన రోడ్ల పనులు చేపట్టిందని అన్నారు. పారిశ్రామిక రంగంలో 23 కొత్త పాలసీలని తెచ్చామని.. ఒక్కో జిల్లాకి ఒక్కో పోర్టు వచ్చేలా ప్రణాళికలు చేసిందని తెలిపారు. వైజాగ్‌లో జరిగిన సమ్మిట్‌లో రూ.13,21,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విదేశీ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆశక్తి చూపుతున్నాయని తెలిపారు. ఆగమశాస్త్ర నియమాల మేరకు ఆలయాల్లో పండితులు పూజాదులు నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఆలయాల్లో చేసిన విధ్వంసం, అపచారాలని సరిచేశామన్నారు. వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయాల నిర్వహణని వైశ్య ప్రముఖులకే అప్పగిస్తున్నామని తెలిపారు. ఆలయాలు ఎకో టెంపుల్ టూరిజం కేంద్రాలుగా మార్పు జరుగుతుందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం పనిచేస్తుందని అన్నారు. 492 పురాతన ఆలయాల్లో రూ.590 కోట్లతో పునఃనిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ఇళ్లులేని పేదలు అందరికి ఇళ్ల స్థలాలు మంజూరుకి రేపటి నుంచి గ్రీవెన్స్ మొదలవుతుందన్నారు. సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టుల్లో 130 నీటిని నిల్వ చేశామని.. 7 లక్షల ఎకరాలకు సమ ృద్ధిగా నీరు అందిస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం క ృష?పట్నం పోర్టుని తిరుపతి జిల్లాలో కలపాలని చూసిందన్నారు. కూటమి ప్రభుత్వం క ృష్ణపట్నం పోర్టుతో పాటు వెంకటగిరిలో మూడు మండలాలను, గూడూరుని నెల్లూరు జిల్లాలో ఉంచిందని.. జిల్లాకి పూర్వ తెస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# రైతులకు గుడ్‌న్యూస్.ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం

**అమరావతి, జనవరి1 :** పాసు పుస్తకాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. శుక్రవారం నుంచి ఆయా జిల్లాల వారీగా పాసు పుస్తకాలను అందజేయాలని నిర?యించింది. ఆయా మండలాల వారీగా ఓ షెడ్యూల్ ఇస్తామని స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. ఆ పాసు పుస్తకాల్లో తప్పులు ఉంటే ఇంటికి వచ్చి అధికారులు సరి చేస్తారని చెప్పుకొచ్చారు. రెవెన్యూ క్లినిక్‌లను అన్ని జిల్లాల్లో విస్తరించి భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపుతామని వివరించారు. ఈ సంవత్సరం భూమి నామ సంవత్సరంగా ఉంటుందని వెల్లడించారు. భూ సమస్యలు పరిష్కారం అవ్వడం తో పాటు తప్పు చేసిన వారిని శిక్షిస్తామని హెచ్చరించారు మంత్రి అనగాని సత్య ప్రసాద్. 2026వ సంవత్సరం ఏపీ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబు గైడెన్స్‌లో తాము ముందుకు వెళ్తామని తెలిపారు. గ్రామాలు అభివ ృద్ధి చెందాలని .. ఏపీని పునః నిర్మించుకుంటున్నామని చెప్పుకొచ్చారు. అన్ని సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అవ్వాలని ఆకాంక్షించారు. 22ఏ జాబితా నుంచి కొన్ని రకాల భూములను తొలగిస్తూ సంతకం చేశానని ప్రస్తావించారు. ఐదు రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగిస్తూ కొత్త సంవత్సరంలో తొలి సంతకం చేశానని తెలిపారు మంత్రి అనగాని సత్య ప్రసాద్. మిగిలిన నాలుగు రకాల భూములపై




త్వరలో జీవోఎంలో చర్చించి నిర?యం తీసుకుంటామని అన్నారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగిస్తూ నిర?యించామని తెలిపారు. ప్రైవేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సుమోటోగా తొలగించాలని ఆదేశించారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధిత పత్రాలు ఒక్కటిగా ఉన్న నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలని సూచించారు. స్వాతంత్ర్య సమర యోధుల భూములకు కూడా 22ఏ నుంచి తొలగించాలని ఆదేశించారు మంత్రి అనగాని సత్య ప్రసాద్. రాజకీయ బాధితులకు కేటాయించిన భూములను కూడా 22ఏ నుంచి తొలగించాలని నిర్దేశించారు. భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ సరిపోతుందని స్పష్టం చేశారు. 10(1) రిజిస్టర్, అడంగల్స్, ఎస్ఎఫ్ఏ లాంటి పాత రెవెన్యూ రికార్డులు ఉన్నా సరిపోతుందని చెప్పుకొచ్చారు. అసైన్‌మెంట్ రిజిస్టర్లు, డీఆర్ దస్త్రాలు ఉన్నా చాలని స్పష్టం చేశారు. రికార్డ్ ఆఫ్ హెూల్డింగ్స్, రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఏదో ఒకటి సరిపోతుందని వివరించారు. 8ఏ రిజిస్టర్లు, డికేటీ పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా సరిపోతుందని క్లారిటీ ఇచ్చారు. దాదాపు 8 రకాల ప్రతాల్లో ఏ ఒక్కటి ఉన్నా 22ఏ నుంచి తొలగించాలని మంత్రి అనగాని సత్య ప్రసాద్ సూచించారు. ఇంకా అదనంగా పత్రాలు కావాలని భూ యాజమానులను తిప్పుకోకూడదని ఆదేశించారు. నూతన సంవత్సరం బహుమతిగా భూయజమానులకు భారీ ఊరట ఇచ్చామని తెలిపారు. రైతులకు, భూ యాజమానుల హక్కులు రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. సూపర్ సిక్స్ గ్యారెంటీలను 18 నెలల్లో చాలా వరకు నెరవేర్చమని చెప్పుకొచ్చారు. అన్నివర్గాల సంక్షేమానికి తమ ప్రభుత్వం క ృషి చేస్తుందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా చరిత్ర స ృష్టించామని అన్నారు. ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించామని తెలిపారు. చరిత్రలో ట్రూ డౌన్ చేసిన చరిత్ర కూటమి ప్రభుత్వానిదని చెప్పుకొచ్చారు. హయాంలో 2019 నుంచి 2024 మధ్య 12 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని గుర్తుచేశారు. తప్పుడు రిజిస్ట్రేషన్‌లకు చెక్ పెట్టామని అన్నారు. ఫ్రీ హెూల్డ్ ల్యాండ్స్‌పై అధ్యయనం చేస్తున్నామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

# తొలి వందే భారత్ స్లీపర్ ఈ రూట్‌లోనే ప్రకటించిన రైల్వే మంత్రి

రైలు ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో ఆత ృతగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు త్వరలో పట్టాలెక్కనున్నట్లు ప్రకటించింది. తొలి రైలు గౌహతి–కోల్‌కతా మధ్య అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ప్రకటించారు. ఈ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. విలేకరు సమావేశంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 'వందే భారత్ స్లీపర్ రైలు టెస్ట్ డ్రైవ్ పూర్తైంది. త్వరలో ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. తొలి రైలు గౌహతి–కోల్‌కతా మధ్య అందుబాటులోకి వస్తుంది. రాబోయే రోజుల్లో ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. వందే భారత్ స్లీపర్.. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మెరుగైన భద్రత, రాత్రిపూట సుదూర ప్రయాణాలకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది' అని తెలిపారు. జనవరి 18–19 తేదీల్లో ఈ ప్రారంభోత్సవం ఉండొచ్చని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు. భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి



ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ చేపడుతున్నారు. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. రాజస్థాన్ కోటా–నాగ్దా సెక్షన్ల మధ్య ట్రయల్స్ నిర్వహించారు. ఈ ట్రయల్స్ విజయవంతమైనట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష?వ్ తెలిపారు. ఈ పరీక్షల్లో రైలు గరిష'ంగా గంటకు 182 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఈ హైస్పీడ్‌లో వాటర్ టెస్ట్ కూడా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ క్స్ వేదికగా షేర్ చేశారు. రైలు హైస్పీడ్‌తో దూసుకెళ్తున్నప్పటికీ నీళ్లతో నిండుగా ఉన్న గ్లాసులు మాత్రం తొణకకుండా స్థిరంగా ఉన్నట్టు వీడియోలో కనిపించింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయా ణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 నుంచి 200 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి. వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యాబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది.

# రూ.1.48 కోట్ల ఫ్లాట్, రూ.20,552 నగదు

**ఢిల్లీ:** ఏడాది ముగింపు సందర్భంగా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తన ఆస్తి వివరాలను వెల్లడించారు . సీఎంతోపాటూ క్యాబినెట్ మంత్రులు కూడా తమ ఆస్తులను ప్రకటించారు. ఈ వివరాలను క్యాబినెట్ సెక్రటేరియట్ విభాగం తాజాగా విడుదల చేసింది. ఆ వివరాల ప్రకారం.. సీఎం నితీశ్ కుమార్‌కు ద్వారకలోని బీహార్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఓ ఫ్లాట్ ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 1.48 కోట్లు. ఇక తన వద్ద రూ. 20,552 నగదు ఉన్నట్లు సీఎం తెలిపారు. అంతేకాదు సీఎం మూడు బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాట్నా సెక్రటేరియట్ ఖాతాలో రూ. 27,217, ఢిల్లీలోని తన ఎస్‌బీఐ పార్లమెంటరీ హౌస్ ఖాతాలో రూ. 3,358, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఖాతాలో రూ. 27,191 నగదు ఉన న్నట్లు సీఎం వెల్లడించారు. ఇక తన వద్ద రూ. 11,32,753 విలువ చేసే ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారు, రూ. 2.03 లక్షల విలువైన ఆభరణాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఆయన మొత్తం చరాస్తుల విలువ రూ. 17,66,196. డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా సహా పలువురు మంత్రులుకూడా తమ



ఆస్తి వివరాలను బహిర్గతం చేశారు. సామ్రాట్ చౌదరి వద్ద రూ.లక్షల్లో బంగారం, సేవింగ్స్‌ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి .. తన వద్ద రూ. 1.35 లక్షల నగదు, తన భార్య వద్ద రూ. 35,000 నగదు ఉన్నట్లు ప్రకటించారు. వీటితోపాటూ పలు బ్యాంకు ఖాతాల్లో సేవింగ్స్ రూపంలో రూ. లక్షల్లో ఉన్నట్లు తెలిపారు. వాటిలో ఎస్‌బీఐ ఖాతాలో రూ. 15,35,789, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాలో రూ. 2,09,688 ఉన్నట్లు వివరించారు. బాండ్లు, షేర్లలో కూడా పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. భార్య, కుమార్తె, కొడుకు పేర్లపై బ్యాంకు డిపాజిట్లు కూడా ఉన్నాయి. ఇక సామ్రాట్ చౌదరి వద్ద రూ. 7 లక్షల విలువైన 2023 మోడల్ బొలెరో నియో ఉంది. తన భార్య వద్ద, తన వద్ద కలిసి రూ. 40 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, పాట్నాలోని గోలా రోడ్డులో తన భార్య పేరుమీద రూ. 29 లక్షల విలువైన ఫ్లాట్ ఉంది. ఇక సామ్రాట్ చౌదరి వద్ద రూ. 4 లక్షల విలువైన ఎన్‌పీ బోర్ రైఫిల్, ఆయన తండ్రి ఇచ్చిన రూ. 2 లక్షల విలువైన రివాల్వర్ కూడా ఉన్నాయి. మరో డిప్యూటీ సీఎం విజయ్ కుమార్ సిన్హా .. తన వద్ద రూ. 88,560 నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ. 55 లక్షలకుపైగా సేవింగ్స్ ఉన్నట్లు ప్రకటించారు. శివ బయోజెనెటిక్, పవర్ గ్రిడ్ వంటి కంపెనీల్లో షేర్లు సహా ఇతర సంస్థల్లో పెట్టుబడులు, రూ. 9.90 లక్షల విలువైన 90 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నట్లు ప్రకటించారు. పలువురు మంత్రులు కూడా ఆస్తి వివరాలను ప్రకటించారు.

# చేసే ప్రతి పనిలో విజయం సొంతమవ్వాలి

**ఢిల్లీ:** ప్రపంచమంతా కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టిన వేళ, దేశ ప్రజలందరికీ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరి జీవితాల్లో అదుతేమైన ఏడాది కావాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ముర్ము, మోదీ ట్వీట్లు పెట్టారు. వారితోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా విషెస్ చెప్పారు. నూతన సంవత్సర శుభ సందర్భంగా, దేశవిదేశాలలో ఉన్న భారతీయ పౌరులందరికీ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. 2026 సంవత్సరం అందరి జీవితాల్లో శాంతి, ఆనందం, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించారు.





మరింత బలమైన, సంపన్నమైన భారతదేశాన్ని నిర్మించడానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు.' 'భారత్?తోపాటు అన్ని దేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హ ృదయపూర్వక శుభాకాంక్షలు, శుభాశీస్సులు తెలియజేస్తున్నాను. నూతన సంవత్సరం నూతన శక్తికి, సానుకూల మార్పులకు ప్రతీక. ఇది ఆత్మపరిశీలన, కొత్త సంకల్పాలకు కూడా ఒక అవకాశం. ఈ సందర్భంగా, దేశాభివ ృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణ పట్ల మన నిబద్ధతను మరింత బలోపేతం చేసుకుందాం" అంటూ ముర్ము పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ వర్సిటీ సత్తా సొంతంగా 'హెర్బల్ టీ' ఫార్ములాలు

**ఒడిశా :** మన దేశ విశ్వవిద్యాలయాల్లో ఏవైనా పరిశోధనలు జరిగితే, వాటిపై అంతర్జాతీయ జర్నల్స్‌లో అధ్యయన నివేదికలు ప్రచురిత ం అవుతుంటాయి. ఇది సర్వసాధారణ విషయం. కానీ ఒక ప్రభుత్వ యూనివర్సిటీ ఇందుకు భిన్నంగా ప్రత్యేక చొరవ చూపి ంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో తమ పరిశోధనా నివేదిక ల్లోని అంశాలకు ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చింది. యూని వర్సిటీయే స్వయంగా ఒక స్టార్టప్‌ను ఏర్పాటు చేసి మరీ వివిధ రకాల హెర్బల్ టీల ఉత్పత్తిని మొదలుపెట్టింది. భారతీయ, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారుచేసిన ఈ ఉత్పత్తులను 7 నెలల క్రితమే మార్కెట్‌లోకి విడుదల చేసింది. దేశంలోని ఇతర వర్సిటీలకు ఆదర్శంగా నిలిచేలా ఓ ప్రభుత్వ విశ్వవిద్యాల యం సాగిస్తున్న విప్లవాత్మక, స్ఫూర్తిదాయక ప్రస్థానం గురించి తెలుసుకుందాం. 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ట్యాగ్‌కు న్యాయంఒడిశా రాష్ట్రంలోని బుర్లా పట్టణంలో సంబల్‌పుర్ యూనివర్సిటీ ఉంది. 2019లో రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఈ విశ్వవిద్యాలయానికి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ నేచురల్ ప్రోడక్ట్స్ అండ్ థెరప్యూటిక్స్'ను మంజూరు చేసింది. 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ట్యాగ్‌కు న్యాయం చేసేలా సొంతంగా చొరవ చూపి ఏదైనా చేసి చూపించమని నాటి రాష్ట్ర ప్రభుత్వం సంబల్‌పుర్ యూనివర్సిటీకి సూచించింది. ప్రస్తుతం మనుష



లకు షుగర్(డయాబెటిస్), ఒబెసిటీ, గుండె జబ్బుల లాంటి జీవనశైలి వ్యాధుల బెడద ఎక్కువగా ఉంది. ఈ వ్యాధుల ముప్పు ను తగ్గించే ఔషధ విలువలు కలిగిన ఆహార ఉత్పత్తులను తయా రుచేస్తే, మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుందని సంబల్‌పుర్ వర్సిటీ గుర్తించింది. వర్సిటీలోని బయోటెక్నాలజీ అండ్ బయో ఇనార్మేటిక్స్ విభాగం విద్యార్థులు, ప్రొఫెసర్లు కలిసి ముమ్మర పరిశోధనలు చేశారు. నెలల తరబడి పరిశోధనలు, ప్రయోగాలు చేసి 6 రకాల ఔషధ మూలికా గ్రీన్ టీల ఫార్ములా లను తయారు చేశారు. గుండె, కిడ్నీలు, ప్రోస్టేట్, మధుమేహం, నిద్రలేమి, కీళ్ల వాతం వంటి ఆరోగ్య సమస్యల ముప్పును తగ్గించేలా ఈ టీలను శాస్త్రీయంగా అభివ ృద్ధి చేశారు. ఈవిధంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ట్యాగ్‌కు సంబల్‌పుర్ వర్సిటీ న్యాయం చేసింది. 7 నెలల క్రితమే మార్కెట్‌లోకి హెర్బల్ టీలుహెర్బల్ టీల ఫార్ములాలను రెడీ చేశాక, ఈ ఏడాది ఆరంభంలో సంబల్‌పుర్ యూనివర్సిటీకి చెందిన ఒక నిపుణుల టీమ్ దేశ రాజధాని దిల్లీకి వెళ్లింది. కేంద్ర ఆయుష్ శాఖ పరిధిలోని సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సీసీఆర్‌హెచ్) విభాగం డైరెక్టర్ జనరల్‌తో వర్సిటీ నిపుణుల టీమ్ భేటీ అయింది. తాము తయారుచేసిన హెర్బల్ టీల ఫార్ములాల గురించి వివరించారు. వాటి అధ్యయన నివేదికలను సమర్పించారు. వర్సిటీ ఆధ్వర్యంలో హెర్బల్ టీల ఉత్పత్తికి అనుమతులను కోరారు. ఇందుకు సీసీఆర్‌హెచ్ పచ్చజెండా ఊపింది. దీంతో సంబల్‌పుర్ యూనివర్సిటీ క్యాంపస్‌లోనే ఒక స్టార్టప్‌ను నెలకొల్పారు. దానిపేరు 'ఆర్కిడ్ హెర్బల్ ప్రైవేట్ లిమిటెడ్'. దీని ఆధ్వర్యంలోనే 6 రకాల హెర్బల్ టీలను ఉత్పత్తి చేయించారు. ఔషధ మూలికలతో కూడిన గ్రీన్ టీ, లెమన్ టీ, కాఫీ, యాలకుల ఇన్‌స్టంట్ టీలను వివిధ పేర్లతో ఉత్పత్తి చేసి 7 నెలల క్రితమే మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఔషధ మూలికలతో కూడిన గ్రీన్ టీకి గ్రీన్ లిఫ్ట్ అనే పేరును పెట్టారు.

# ఇంట్లో మాతృభాషలోనే మాట్లాడండి భాషా వివాదంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ కీలక సూచన

**కశ్మీర్ :** దేశంలో భాషా వివాదం ముదురుతున్న తరుణంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి భారతీయుడు తన సొంత భాషను గౌరవించాలని.. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో మాత ృ భాషలోనే సంభాషించాలని ఆయన కోరారు. భాషా వైవిధ్యం దేశానికి బలం కావాలి తప్ప బలహీనత కాకూ డదని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక పుస్తకావిష్కరణ కార్యక్ర మంలో పాల్గొన్న భగవత్ మాట్లాడుతూ.. భారతీయ సంస్క ృతిలోని లోతైన అర్థాలను వివరించడానికి ఇంగ్లీష్ భాషలో తగిన పదజాలం లేదని అన్నారు. ఉదాహరణకు 'కల్పవ ృక్షం' అనే పదాన్ని ఇంగ్లీష్‌లోకి అనువదిస్తే దాని అసలు అర్థం, ఆధ్యాత్మికత దెబ్బతింటుందని ఆయన పేర్కొన్నారు. కేవలం ఇంగ్లీష్ మీడియం చదువుల వల్ల భాషలు అంతరించిపోవని.. ఇంట్లో మాత ృభాష లో మాట్లాడటం మానేయడం వల్లనే ప్రాంతీయ భాషలకు ముప్పు



వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారుప్రజలను కులం, మతం, సంపద లేదా భాష ఆధారంగా అంచనా వేయకూడదని భగవత్ సూచించారు. "భారతదేశం అందరిదీ.. ఇక్కడ పుట్టి, ఈ దేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరూ భారతీయులే" అని ఆయన స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక వేత్తలు కూడా ఇప్పుడు ఇంగ్లీష్‌ను ఆశ్రయిం చాల్సి రావడం మన భాషల పట్ల పెరుగుతున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని అన్నారు. నైతిక విలువలు, సంప్రదాయాలు తదుపరి తరాలకు అందాలంటే మాత ృభాషను కాపాడుకోవడం ఒక్కటే మార్గమని ఆయన ఉదౌటించారు. ఇదీ చూడండి: ఆరెస్సెస్‌లోకి ముస్లింలను అనుమతిస్తారా.. మోహన్ భగవత్ ఏం చెప్పారంటేకశ్మీర్ లో 'ఉగ్రవాదానికి' చెక్.. రంగంలోకి విలేజ్ డిఫెన్స్ గార్డ్స్ఈ వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యాయి. మాత ృభాషపై భగవత్ చేసిన సూచనలను పలువురు ఆహ్వానిస్తుండగా.. మరికొందరు మాత్రం తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇంగ్లీషు భాష మాట్లాడడం బాగా అలవాటు అవ్వాలంటే ఇంట్లో కూడా ఆ భాషలోనే మాట్లాడాలంటూ పలువురు సూచిస్తున్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా డాక్టర్‌తో సహా 7 మంది అరెస్ట్

**తిరువనంతపురం, జనవరి 1:** విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్నా ముఠా గుట్టు రట్టు అయింది. కేరళలోని తిరువనంతపురంలో మాదక ద్రవ్యాలను సప్లయ్ చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఒక డాక్టర్, బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జరీ (బీడీఎస్) విద్యార్థినితో సహా ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా మాదకద్రవ్యాల నిరోధక ప్రత్యేక



కార్యాచరణ బ ృందాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అద్దె ఇంట్లో నుంచి ఎండీఎంఏ, హైబ్రిడ్ గంజాయి , గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన ఏడుగురిని డాక్టర్ విఘ్నేష్ దత్తన్, బీడీఎస్ విద్యార్థిని హలీనా, అసిమ్, అవినాష్, అజిత్, అన్సియా, హరీష్‌గా పోలీసులు గుర్తించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం నిందితుల్లో ఒకరైన అవినాష్ ఒక ఐటీ ఉద్యోగి కావాడం గమన్హారం. అలానే అసిమ్, అజిత్, అన్సియా గతంలో కూడా పలు మాదకద్రవ్యాల కేసులలో నిందితులుగా ఉన్నారని పోలీసుల విచారణలో వెల్లడైంది. పోలీసులు చేసిన ఆకస్మిక తనిఖీల్లో నాలుగు గ్రాముల ఎండీఎంఏ, ఒక గ్రాము హైబ్రిడ్ గంజాయి, 100 గ్రాముల గంజాయి దొరికింది. నిందితులు() విద్యార్థులకు హైబ్రిడ్ గంజాయిని గ్రాముకు రూ. 3,000 చొప్పున విక్రయిస్తున్నారని పోలీసులు తెలిపారు. అలానే రెండు కార్లు, రెండు బైక్‌లను మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారంతో కనియాపురం తోప్పిల్ ప్రాంతంలో ఓ అద్దె ఇంట్లో ఉన్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గతంలోనూ ఈ నిందితులను పట్టుకునే ప్రయత్నం చేయగా.. తమ కారుతో పోలీసు జీపును ఢీకొట్టి పారిపోయారు. ఆ సమయంలో వారిని అడ్డుకోవడానికి పోలీసులు చేసిన ప్రయత్నం విఫలమైంది. తాజాగా నిందితులు కనియపురం తోప్పిల్‌లో దాక్కున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఇంటిని చుట్టు ముట్టి.. నిందితులను అరెస్ట్ చేశారు. ఈ డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిలో వైద్య విద్యార్థిని(), ఐటీ ఉద్యోగి ఉండటం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తుంది.

# విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత మహిళలు అరెస్ట్

**ముంబై, జనవరి 01:** నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో




రూ. 19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

# న్యూఇయర్ పార్టీలో తీవ్ర విషాదం బార్‌లో మంటలు చెలరేగి 40 మంది మృతి

**స్విట్జర్లాండ్ :** స్విట్జర్లాండ్ లో జరిగిన న్యూఇయర్ పార్టీలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. స్కీ రిసార్ట్ పట్టణం క్రాన్స్ మోంటానా లోని ఒక బార్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మ ృతుల సంఖ్య భారీగా పెరిగింది. ఇప్పటి వరకూ 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా నివేదించింది. లే కాన్స్టెలేషన్ అనే బార్‌లో గురువారం తెల్లవారుజా మున 1:30 గంటల సమయంలో



పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో బార్‌లో 100 మందికిపైగా ఉన్నారు. పేలుడు తర్వాత పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటలు బార్ మొత్తం వ్యాపించడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. కొత్త ఏడాది రోజున ఈ ఘటన అనేక కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. మ ృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యక్తిపై దాడి తీవ్ర గాయాలు

**బంగ్లాదేశ్:** మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు ఆగడం లేదు ). తాజాగా మరో హిందూ వ్యక్తి పై మూక దాడి జరిగింది. ఈ దాడిలో సదరు వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక మీడియా వివరాల ప్రకారం.. డిసెంబర్ 31న దేశంలోని షరియ త్‌పూర్ జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. 50 ఏండ్ల వ్యక్తి ఖోకోన్ దాస్ పై ఓ బ ృందం దాడి చేసింది. పదునైన ఆయుధాలతో గాయప రిచింది. అనంతరం



నిప్పటించింది. ఈ దాడిలో ఖోకోన్ దాస్ తీవ్రంగా గాయపడ్డాడు. కాగా, బంగ్లాదేశ్‌లో హిందూ వ్యక్తిపై దాడి జరగడం నెల రోజుల వ్యవధిలో ఇది నాలుగో ఘటన. డిసెంబర్ 24న బంగ్లాదేశ్‌లోని కలిమోహర్ యూని యన్‌లోని హొసైన్‌డంగా ప్రాంతంలో 29 ఏండ్ల అమ ృత్ మండల్ అనే వ్యక్తిని ఓ గుంపు కొట్టి చంపిన విషయం తెలిసిందే. అంతకుముందు అంటే డిసెంబర్ 18వ తేదీన భాలుకాలో హిందూ వ్యక్తి దీపు చంద్ర దాస్‌ను ఓ గుంపు కొట్టి చంపింది. డిసెంబర్ 30న కూడా మైమెన్‌సింగ్ జిల్లాలోని ఓ వస్త్ర కర్మాగారంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న హిందూ కార్మికుడిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఇలా వరుస దాడులతో బంగ్లాదేశ్‌లోని హిందువుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు

గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్ఈ పంచాయితీకి బిఆర్ఎస్ సిద్ధం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్ధం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పఎ÷-లాన్‌చేసిందన్నది బిఆర్ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం



బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

# చలి గుప్పిట్లో తెలుగు రాష్ట్రాలు

## పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు



ఏపీ, తెలుగు రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్ధిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కొస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

# కొత్త ఏడాదిలోనూ ధరల పరుగుల



## స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి

కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

# మనీలాండరింగ్ కేసులో ఇడి దాడులు



## అండర్ అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ ఇంట్లో సోదాలు

## భారీగా లెక్క చూపని బంగారం, వజ్రాలు, నగదు పట్టివేత

**న్యూఢిల్లీ,జనవరి1:** మనీలాండరింగ్ కేసుకు సంబంధించి స్వర్వప్రియ విహార్ ప్రాంతంలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు,35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్ కుమార్, ఇందర్జీత్ సింగ్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇందర్జీత్ ప్రైవేట్ ÷నాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్ సింగ్ జంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భం గా డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులు కౌంటింగ్ మిషన్ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్ యాదవ్,అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15 కి పైగా ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం



**జయపుర,జనవరి1:** రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ప÷-లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# చైనా మాంజా విక్రయించినా, వినియోగించినా చర్యలు తప్పవు

## పరిగి డిఎస్పి శ్రీనివాస్



**జనవరి 2 పరిగి :** నిషేధిత చైనా మాంజా విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని పరిగి డిఎస్పి శ్రీనివాస్, ఓ ప్రకటనలో తెలియజేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గాలిపటాల ఎగరవేతకు యువత సిద్ధమవుతున్న తరుణంలో, ప్రమాదకరమైన చైనా మాంజా వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నాయని, అందుకే ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.చైనా మాంజా (సింథటిక్ దారం, గాజు పొడి కలిపిన దారం) వినియోగం వల్ల పక్షుల మెడలు, రెక్కలు కోసుకుపోవడం, ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడటం, ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని డిఎస్పీ వివరించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ నిషేధిత మాంజాను ఎవరైనా విక్రయించినా లేదా వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.చైనా మాంజా విక్రయం లేదా వినియోగంలో పాల్గొన్నవారికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. నిషేధిత మాంజా నిల్వలు, విక్రయాలపై పరిగి విజన్ పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజలు చైనా మాంజాను పూర్తిగా నివారించి, ప్రభుత్వ అనుమతితో ఉన్న కాటన్ దారాలతో మాత్రమే గాలిపటాలు ఎగరవేయాలని డిఎస్పీ. శ్రీనివాస్, సూచించారు. ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు



**జనవరి 2 పరిగి :** నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. గురువారం తెల్లవారుజామునుంచే భక్తులు క్యూకట్టారు. ఆయా దేవలయాల్లో ప్రత్యేక పూజలు, నిర్వహించిన భక్తులు, పాంబండ రామలింగేశ్వర దేవాలయం, మైలారం వెంకటేశ్వర స్వామి దేవాలయం పరిగి పట్టణంలోని శిరిడి సాయిబాబా, అయ్యప్ప దేవాలయం, శివాలయం , వెంకటేశ్వర స్వామి, లొంక ఆంజనేయ స్వామి దేవాలయం, దామ గుండం, ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయాలకు భక్తులు భారీగా తరలివెళ్ల డంతో అందుకు తగ్గట్లుగా పార్కింగ్, క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం కల్పించారు.

నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు విచ్చేసే భక్తులందరికి స్వామి వారి దర్శన భాగ్యం కల్పిస్తామని ఆయా దేవదాయాల ఈవో, లు చైర్మన్లు, తెలిపారు. ఆలయాలకు వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది.

# రాత్రి పూట ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను తీసుకోకూడదు..

మనం తీసుకునే ఆహారంపైనే మన శరీర ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. మన ఆరోగ్యమే కాకుండా మన నిద్ర కూడా మనం తీసుకునే ఆహారంపైనే ఆధారపడి ఉంటుందని మీకు తెలుసా. మారిన జీవన విధానం కారణంగా మనలో చాలా మంది జంక్ ఫుడ్ ను తీసుకుంటూ ఉన్నారు. ఇది మన నిద్రపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. నిద్రలేమి సమస్యలు కూడా తలెత్తుతాయి. అంతేకాకుండా రాత్రి పూట సరిగ్గా నిద్రించకపోవడం వల్ల మరుసటి రోజు చిరుతిళ్లను తినాలనే కోరిక కలుగుతుంది. కనుక మనం నిద్రించే ముందు తీసుకోవాల్సిన ఆహారంపై తగిన శ్రద్ధ చూపించడం చాలా అవసరం. మనం తీసుకునే భోజనమే మన నిద్ర నాణ్యతను ప్రభావితం చేస్తుంది. కనుక రాత్రి భోజన విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. రాత్రి భోజనంలో కొన్ని ఆహారాలను నిషేధించాలి. రాత్రి భోజనంలో తీసుకోకూడని కొన్ని ఆహారాల గురించి పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు.కారంగా ఉండే ఆహారాలు..కారంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. దీని వల్ల నిద్రపోవడం కష్టమవుతుంది. కనుక వీటికి బదులు నిద్రించే ముందు హెర్బల్ టీ లేదా పెరుగన్నం వంటి ఆహారాలను తీసుకోవడం మంచిది. కాఫీ, టీ లలో కెఫీన్ ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల వీటిలో ఉండే కెఫీన్ శరీరంలో గంటల తరబడి ఉంటుంది. ఇది నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. కనుక కెఫీన్ కు బదులుగా గోరు వెచ్చని పాలు, హెర్బల్ టీ లను తీసుకోవడం ఉత్తమం. మద్యం తీసుకోవడం వల్ల మొదట్లో నిద్రపోయినప్పటికీ ఇది నిద్ర చక్రానికి ఆటంకం కలిగిస్తుంది. ఫలితంగా నిద్రలేమితో పాటు నిద్ర నాణ్యత కూడా లోపిస్తుంది. కనుక నిద్రించే ముందు ఆల్కహాల్ ను తీసుకోకపోవడమే మంచిది. కొవ్వు ఉండే ఆహారాలు సులభంగా జీర?మవ్వవు. దీంతో కడుపులో అసౌకర్యం, నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. కనుక నిద్రించే ముందు పండ్లు, కూరగాయలు వంటి ఆహారాలను



తీసుకోవాలి.చక్కెర ఆహారాలు..చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీని వల్ల శక్తి తగ్గిపోతుంది.నిద్రపోవడం కష్టంగా మారుతుంది. కనుక నిద్రించే ముందు చక్కెర కలిగిన ఆహారాలను తీసుకోకూడదు. నిద్రించే ముందు ఎక్కువగా భోజనం చేయడం వల్ల కడుపులో అసౌకర్యంగా ఉంటుంది. దీని వల్ల నిద్రకు అంతరాయం కలుగుతుంది. కనుక పడుకోవడానికి కొన్ని గంటల ముందుగానే తేలికగా జీర?మయ్యే ఆహారాన్ని తీసుకోవాలి. జంక్ ఫుడ్ లో అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి త్వరగా జీరమవ్వవు. నిద్రకు, జీర?క్రియకు అంతరాయాన్ని కలిగిస్తాయి. కనుక పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు వంటి ఆహారాన్ని ఎంచుకోవడం ఉత్తమం. కార్బోనేటెడ్ పానీయాలు కడుపు ఉబ్బరానికి , అజీరానికి కారణమవుతాయి. దీని వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. వీటికి బదులుగా నీటిని లేదా హెర్బల్ టీ లను తాగడం మంచిది.అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు..అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల జీర?క్రియ కష్టంగా మారుతుంది. రాత్రి సమయంలో అసౌకర్యంగా ఉంటుంది. కనుక రాత్రి భోజనంలో లీన్ ప్రోటీన్ ను తక్కువగా తీసుకోవడం మంచిది. డార్క్ చాక్లెట్ లో ఉండే ఆమైనో ఆమ్లాలు, కెఫీన్ రాత్రంతా మనం మేల్కొని ఉండేలా చేస్తాయి. కనుక రాత్రి నిద్రించే ముందు డార్క్ చాక్లెట్ ను తీసుకోకూడదు. దీనిని పగటి పూట తీసుకోవడం మంచిది. ఈ ఆహారాలన్నీ కూడా నిద్రకు ఆటంకాన్ని కలిగిస్తాయి. కనుక రాత్రి నిద్రించే ముందు తేలికగా, సులభంగా జీరమయ్యే ఆహారాలను ఎంచుకోవాలి. అలాగే పడుకునే ముందు రెండు లేదా మూడు గంటల తీసుకోవాలి.

# హ్యాంగోవర్ వచ్చిందా.. ఇలా చేయండి చాలు

నేటి తరుణంలో యువత ఎక్కువగా రాత్రి సమయం పార్టీల పేరుతో గడిపేస్తున్నారు. రాత్రి పార్టీ చేసుకునేటప్పుడు బాగానే ఉన్నా మరుసటి రోజు మాత్రం కథ వేరేలాగా ఉంటుంది. అధికంగా మద్యం సేవించడం వల్ల , అతిగా తినడం వల్ల అలసట, శరీర నొప్పులు, వికారం, తలనొప్పి, వాంతులు, నిద్ర సరిగ్గా లేకపోవడం వంటివి జరుగుతాయి. అంతేకాకుండా శరీరం డీహైడ్రేటెడ్ గా మారడం, కడుపులో చికాకు వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. అధికంగా మద్యం తీసుకోవడం వల్ల మూత్రవిసర్జన ఎక్కువగా ఉంటుంది. పేగుల పొర దెబ్బతింటుంది. కాలేయ పనితీరు మందగిస్తుంది. ఎలక్ట్రోలైట్ సమతుల్యత దెబ్బతింటుంది. రక్తంలో చక్కెర స్థాయిలను, రోగనిరోధక శక్తిని కూడా మద్యం ప్రభావితం చేస్తుంది. నిద్రలేమి సమస్యలు కూడా తలెత్తుతాయి. కనుక పార్టీ చేసుకున్న తరువాత శరీరం కోలుకోవడానికి తగిన సమయాన్ని ఇవ్వాలి. సరైన ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. పార్టీ చేసుకున్న తరువాత వచ్చే అసౌకర్యాన్ని తగ్గించే కొన్ని చిట్కాల గురించి వైద్యులు వివరిస్తున్నారు.నీటిని ఎక్కువగా తీసుకోవాలి..ఆల్కహాల్ మూత్రవిసర్జన ఎక్కువ అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం ద్రవాలను కోల్పోతుంది. కనుక ఉదయం నిద్రలేచిన తరువాత సాధారణ నీటిని ఎక్కువగా తీసుకోవాలి. అలాగే కొబ్బరి నీళ్లు, ఒఆర్ఎస్, ఉప్పు, చక్కెర కలిపిన నీరు తాగాలి. ఇలా తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన నీరు తిరిగి అందుతుంది. ఎలక్ట్రోలైట్స్ పునరుద్దరించబడతాయి. శరీరం హైడ్రేటెడ్ గా ఉంటుంది. పార్టీ తరువాత జీరాశయంలో చికాకు ఎక్కువగా ఉంటుంది. కనుక



పెరుగన్నం, కిచిడీ, అరటిపండ్లు, ఉడికించిన గుడ్లు, టోస్ట్ లేదా బ్రెడ్ వంటి వాటిని తీసుకోవాలి. ఇవి సులభంగా జీరమవుతాయి. కనుక పొట్టకు శాంతత చేకూరుతుంది. వీటిని తక్కువ మొత్తంలో ఎక్కువసార్లు తీసుకోవడం వల్ల వికారం, ఆమ్లత్వం తగ్గుతాయి. గ్యాస్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.నిద్రను రీసెట్ చేసుకోవాలి..మద్యం తీసుకోవడం వల్ల ఎక్కువ సమయం నిద్రపోయినప్పటికీ గాఢ నిద్రకు ఇది భంగం కలిగిస్తుంది. కనుక పార్టీ చేసుకున్న తరువాత పగటి పూట నిద్రించాలి. అలాగే సూర్యకాంతి శరీరానికి తగిలేలా చర్యలు తీసుకోవాలి. కొద్దిగా నడవడం, చిన్న చిన్న పనులు చేయడం వల్ల రాత్రి పూట నిద్రపడుతుంది. నిద్రలేమి సమస్యలు రాకుండా ఉంటాయి. పార్టీ తరువాత నొప్పులు తగ్గడానికి చాలా మంది మందులను వాడుతూ ఉంటారు. కానీ మందులను వాడడం కంటే నీటిని ఎక్కువగా తీసుకోవడం, విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. ఆల్కహాల్ తీసుకున్న తరువాత మందులు వేసుకోవడం వల్ల కాలేయంపై ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. దీంతో కాలేయ ఆరోగ్యం దెబ్బతింటుంది. కనుక పార్టీ తరువాత మందులను వాడకపోవడమే మంచిది. ఒకవేళ మందులు వేసుకున్నప్పటికీ ఆల్కహాల్, మీరు తీసుకున్న మందులు కలవకుండా చూసుకోవాలి.

హ్యాంగోవర్ లక్షణాలను గుర్తించాలి..మద్యం తాగిన తరువాత హ్యాంగోవర్ లక్షణాలు రావడం సహజం. కానీ తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులు, ఛాతీలో అసౌకర్యం, తల తిరిగినట్టుగా ఉండడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలు జీరా?శయాంతర రక్తస్రావం లేదా ఇతర తీవ్ర అనారోగ్య సమస్యలను సూచిస్తుంది. కనుక లక్షణాలు గుర్తించి జాగ్రత్తగా ఉండడం అవసరం. చాలా మంది పార్టీ చేసుకున్న తరువాత కోలుకోవడానికి ఖరీదైన డీటాక్స్ పానీయాలను తాగుతూ ఉంటారు. కానీ ఇవి అవసరం లేదని మన శరీరం మనకు చూపించే లక్షణాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందని వైద్యులు చెబుతున్నారు.


# ఇవి ఆరోగ్యకరమైన ఆహారాలే.. కానీ వీటిని చాలా మంది తప్పుగా తింటున్నారు..

ప్రస్తుత కాలంలో చిరుతిళ్లు, వివిధ రకాల ఆహార పదార్థాల మార్కెట్ ను పెంచుకోవడానికి వాటిని ఆరోగ్యానికి మేలు చేసేవిగా చెప్పి అమ్ముతున్నారు. వీటిలో తక్కువ క్యాలరీలు, ఎక్కువ పోషకాలు ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యప్రయోజనాలు చేకూరుతాయని చెప్పడం వల్ల ప్రజలు వాటిని కొనుగోలు చేసి ఆహారంలో భాగంగా తీసుకుంటూ ఉంటారు. అలాగే సేంద్రీయ పద్దతుల్లో తయారు చేసిన ఆహార పదార్థాలు అనగానే ఎంత ఖర్చు చేయడానికైనా వెనుకాడడం లేదు. ఆరోగ్యకరమైన ఆహారాలు అని చెప్పినప్పటికీ వీటికి తీపిని జత చేస్తూ ఉంటారు. దీంతో వాటిలో క్యాలరీలు పెరుగుతాయి. ఆహారానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుంది. ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాలు అని బ్రాండ్ ఉన్నప్పటికీ వీటిలో చక్కెరలు లేవని అర్థం కాదు. అంతేకాకుండా వీటిని కల్తీ చేయవచ్చు లేదా వాటి పోషకాహార సూచికలను తప్పుగా ముద్రించవచ్చు. ఇలాంటి వాటిని తీసుకోవడం వల్ల శరీర బరువు పెరగడంతో పాటు ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. ఆరోగ్యకరమైన ఆహారాల పేరుతో మార్కెట్ లో లభించే కొన్ని ఆహారాల గురించి అలాగే వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు ఏవిధంగా పెరుగుతుందో వైద్యులు వివరాలను వెల్లడిస్తున్నారు.ప్రాసెస్ చేసిన గింజలు, విత్తనాలు..గింజలు, విత్తనాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అలాగే వీటిని మనం రోజుకు 25 నుండి 30 గ్రాముల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అయితే ప్రాసెస్ చేసిన గింజలు చాలా రుచిగా ఉంటాయి. దీంతో వాటిని ఎక్కువ మొత్తంలో తింటూ ఉంటారు. వీటిని అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల శరీర బరువు పెరుగుతుంది. కనుక ప్రాసెస్ చేసిన గింజలకు బదులుగా ముడి గింజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్యప్రయోజనాలు కలుగుతాయి. అయితే ప్రాసెస్ చేసిన అవకాడో డిప్స్, సాస్ లల్లో ఆరోగ్యానికి హాని కలిగించే పదార్థాలు కూడా ఉంటాయి. ప్రాసెస్ చేసిన అవకాడో డిప్ లను తీసుకోవడం వల్ల క్యాలరీలు ఎక్కువై శరీర బరువు పెరుగుతుంది. కనుక అవకాడోలను నేరుగా తీసుకున్నప్పుడే మన ఆరోగ్యానికి మేలు కలుగుతుంది.రెడీమెడ్ స్మూతీలు.. కూరగాయలు, పండ్లతో చేసిన రెడీమెడ్ స్మూతీ లు మనకు మార్కెట్ లో లభిస్తూ ఉంటాయి. పండ్లు, కూరగాయలతో చేయడం వల్ల ఇవి ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ వీటిలో చక్కెరలు అధికంగా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతో పాటు క్యాలరీలు కూడా పెరుగుతాయి. కనుక తాజా పండ్లతో అప్పటికప్పుడు స్మూతీలను చేసి తీసుకోవడం మంచిది. ప్యాకెట్ లలో లభించే గ్రానోలా, కార్న్‌ఫ్లేక్స్ వంటి వాటికి చక్కెరను జత చేసి అమ్ముతూ ఉంటారు. ఇవి ఆరోగ్యకరమే



అయినప్పటికీ చక్కెరలను జత చేయడం వల్ల క్యాలరీల శాతం పెరుగుతుంది. దీంతో వీటిని తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు ఆరోగ్యానికి కూడా హాని కలుగుతుంది. కనుక వీటి ఎంపికలో జాగ్రత్త వహించడం చాలా అవసరం.ప్రోటీన్ బార్స్..ప్రోటీన్ బార్ లేదా ఎనర్జీ బార్ లను తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే మేలు కంటే హానే ఎక్కువగా ఉంటుంది. వీటిలో చక్కెరలు అధికంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల డయాబెటిస్, ఊబకాయం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కనుక ఇంట్లోనే చక్కెరలు లేకుండా ప్రోటీన్ బార్ లను తయారు చేసుకోవడం మంచిది. సలాడ్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే వీటిలో వాడే సలాడ్ డ్రెస్సింగ్స్ వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. ఈ డ్రెస్సింగ్స్ లో కొవ్వును పెంచే పదార్థాలతో పాటు హానికరమైన పదార్థాలు కూడా ఉంటాయి. కనుక ఇంట్లోనే ఈ డ్రెస్సింగ్స్ ను తయారు చేసుకోవడం ఉత్తమం. ఆరోగ్యక రమైన ఆహారాలను ఎంపిక చేసుకునేటప్పుడు ప్యాకెట్ వెనుక ఉండే లేబుళ్లను పరిశీలించడం చాలా అవసరం. అదనంగా జోడించిన చక్కెరలు ఉండే ఆహారాలను తినకూడదు. తక్కువ క్యాలరీలు ఉన్న ఆహారాలను తీసుకోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు.

# అసలు యాంటీ ఆక్సిడెంట్లు అంటే ఏమిటి.. వీటి వల్ల ఎలాంటి లాభాలు ఉంటాయి..




సాధారణంగా మనం పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకుంటూ ఉంటాం. చక్కని ఆహారం మన ఆరోగ్యానికి ఎంతో అవసరమనే విషయం మనందరికీ తెలిసిందే. మన శరీరానికి అవసరమయ్యే వాటిల్లో యాంటీఆక్సిడెంట్లు కూడా ఒకటి . యాంటీఆక్సిడెంట్లు శరీరంలో హానికరమైన ఫ్రీ రాడికల్స్ తో పోరాడే అణువులు. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్ ను తటస్థీకరిస్తాయి, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి మనల్ని దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల బారిన పడకుండా కాపాడతాయి. మన మొత్తం శరీర ఆరోగ్యానికి మద్దతును ఇస్తాయి. అనేక మొక్క ఆధారిత ఆహారాల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. విటమిన్ ఎ, సి, ఇ, సెలీనియం, ఫ్లేవనాయిడ్స్, ఫ్లేవోన్లు, ఫైటో కెమికల్స్ అన్నీ కూడా సాధారణ యాంటీ ఆక్సిడెంట్లల్లో ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లను తీసుకోవడం వల్ల మన శరీరానికి అనేక విధాలుగా మేలు కలుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే ప్రయోజనాల గురించి వైద్యులు వివరిస్తు న్నారు.చర్మ ఆరోగ్యానికి..వృద్దాప్య ఛాయలను తగ్గించడంలో, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో యాంటీ ఆక్సిడెంట్లు మనకు ఎంతో సహాయపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల యూవీ కిరణాల నుండి, కాలుష్యం నుండి కూడా చర్మానికి రక్షణ లభిస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉంటాయి. మొత్తం చర్మ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలు దెబ్బతినకుండా రక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తనాళాల పనితీరు మెరుగుపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ వల్ల కలిగే ఆక్సీకరణను, రక్తపోటును తగ్గించడంలో కూడా యాంటీ ఆక్సిడెంట్లు మనకు దోహదపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు చక్కని గుండె ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయి.జ్ఞాపకశక్తికి..యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల వయసు పైబడడం వల్ల వచ్చే అభిజ్ఞా క్షీణత తగ్గుతుంది. అల్జీమర్స్ వంటి సమస్యల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు. విటమిన్ సి, ఇ వంటి ఆహారాలను, యాంటీ ఆక్సిడెంట్లను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ ల బారిన పడే అవకాశాలు తగ్గుతాయి. శరీరానికి ఇన్ఫెక్షన్ లకు వ్యతిరేకంగా పోరాడే శక్తి పెరుగుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. వయసు పైబడడం వల్ల వచ్చేకంటి సమస్యలు రాకుండా ఉంటాయి.బరువు తగ్గేందుకు..

కూరగాయలు, పండ్లు ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ తో నిండి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జీవక్రియ పెరుగుతుంది. అలాగే వీటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. ఇలా అనేక విధాలుగా యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరానికి మేలు చేస్తాయి.

వీటిని తీసుకోవడం వల్ల మొత్తం శరీర ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. బెర్రీస్, కాఫీ, గ్రీన్ టీ, డార్క్ చాక్లెట్, బెల్ పెప్పర్ వంటి వాటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.

అలాగే నారింజ, బొప్పాయి, దానిమ్మ, వివిధ రకాల ఆకుకూరలు కూడా యాంటీ ఆక్సిడెంట్లను ఎక్కువగా కలిగి ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది.

# కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లకు చోటు





## టీ 20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

## పేస్, స్పిన్ ఆల్‌రౌండర్లతో ఆసీస్ జట్టు

## జనవరి 31 వరకు మార్పులకు అవకాశం

భారత్ - శ్రీలంక వేదికగా జరగనున్న టీ 20 వరల్డ్ కప్ ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. ఉపఖండ పరిస్థితులను ద ృష్టిలో పెట్టుకుని, స్పిన్ బౌలింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తూ సెలెక్టర్లు జట్టును రూపొందించారు. నెమ్మదైన పిచ్‌లు, టర్న్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో రాణించేలా సమతూకంతో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మిచెల్ స్టార్క్‌కు ప్రత్యామ్నాయాన్ని తీసుకోకపోవడం ఈసారి ఆస్ట్రేలియా వ్యూహంలో పెద్ద మార్పుగా భావిస్తున్నారు. మరోవైపు ఇటీవలే టీ20ల్లోకి అడుగుపెట్టిన కూపర్ కానొలీకి జట్టులో చోటు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఇది స్పిన్‌కు తగిన ఆల్‌రౌండ్ ఎంపికలపై ఆస్ట్రేలియా ద ృష్టి పెట్టిందని సూచిస్తోంది.గాయాల నుంచి కోలుకున్న ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్లకు సెలెక్టర్లు అవకాశం ఇచ్చారు. కమ్మిన్స్ ఈ నెలాఖరులో స్కాన్ చేయించుకోనుండగా, దాని ఫలితాల ఆధారంగా అతడి పూర్తి ఫిట్‌నెస్‌పై స్పష్టత రానుంది. హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఇద్దరూ హ్యామ్‌స్ట్రింగ్ గాయాల నుంచి రికవరీ అవుతున్నారు.జట్టు ఎంపిక వెనుక ఉన్న ఆలోచనను సెలక్షన్ కమిటీ చైర్మన్ జార్జ్ బెయిలీ వివరించారు. "ఇటీవల టీ20 ఫార్మాట్‌లో జట్టుకు మంచి విజయ పరంపర ఉంది. శ్రీలంక, భారత్‌లో ఉండే విభిన్న పరిస్థితులకు తగిన సమతూకంతో జట్టును ఎంపిక చేశాం. కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఫిట్‌నెస్ పరంగా మంచి దిశలో ఉన్నారు. వరల్డ్‌కప్‌కు వారు అందుబాటులో ఉంటారనే నమ్మకం మాకు ఉంది" అని బెయిలీ తెలిపారు. ఇది ప్రాథమిక స్క్వాడ్ మాత్రమేనని, అవసరమైతే జనవరి 31 వరకు మార్పులకు అవకాశం ఉందని కూడా స్పష్టం చేశారు. వరల్డ్ కప్‌కు ముందు పాకిస్తాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు జట్టును తర్వాత ప్రకటించనున్నట్లు తెలిపారు.ఆస్ట్రేలియా ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వేతో, ఫిబ్రవరి 16న కాండీలో శ్రీలంకతో, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరుగుతాయి. సూపర్ ఎయిట్‌కు అర్హత సాధిస్తే భారత్‌కు ప్రయాణించాల్సి ఉంటుంది.ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్ జట్టు మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానొలీ, ప్యాట్ కమిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్ వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, అడమ్ జాంపా.

# సిడ్నీ టెస్టులో గెలిస్తేనే స్టోక్స్-మెక్‌కల్లమ్‌పై నమ్మకం వచ్చేది

- యాషెస్ సిరీస్ ఆఖరి టెస్టు ముందు మైకెల్ వాన్ వ్యాఖ్యలు

ఇంగ్లండ్ క్రికెట్ భవిష్యత్తును నిరయించే మ్యాచ్‌గా సిడ్నీ టెస్టు మారవచ్చని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ హెచ్చరించాడు. బాక్సింగ్ డే టెస్టులో వచ్చిన విజయంతో ఇంగ్లండ్ జట్టుకు ఆత్మవిశ్వాసం పెరిగినా, అది పూర్తిస్థాయి టెస్ట్ విజయం కాదని, సిడ్నీలో జరిగే ఆఖరి యాషెస్ టెస్ట్ అసలు పరీక్షగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు.సిరీస్ ఆరంభంలోని తొలి మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ దారుణంగా విఫలమై యాషెస్ కోల్పోయింది. అయితే ఎంసీజీలో బౌలర్లకు అనుకూలంగా మారిన పిచ్‌పై ఇంగ్లండ్ రాణించింది. ఆ మ్యాచ్‌లో మొత్తం 36 వికెట్లు పడగా, అన్నీ ఫాస్ట్ బౌలర్లకే దక్కాయి. రెండు రోజుల్లోనే మ్యాచ్ ముగియడంతో అది నిజమైన టెస్ట్ క్రికెట్ కంటే లాటరీలా అనిపించిందని వాన్ వ్యాఖ్యానించాడు.సిడ్నీ టెస్టు ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించిన వాన్, మెల్‌బోర్న్ విజయం మంచి మోరల్ బూస్ట్ ఇచ్చినా, అది ఇంగ్లండ్ జట్టు నిజమైన పురోగతిని చూపించలేదన్నారు. "ఇది రెండు రోజుల మ్యాచ్ కాకూడదు. ఇక్కడ గట్టి పోరాటం చేసి గెలిస్తేనే స్టోక్స్%--%మెక్కల్లమ్ కాంబినేషన్ నిజంగా ముందుకు వెళ్తుందనడానికి ఆధారంగా ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశాడు.ఎంసీజీలో వచ్చిన విజయం 2011 తర్వాత ఆస్ట్రేలియాలో ఇంగ్లండ్ సాధించిన తొలి టెస్ట్ విజయం కావడం గమనార్హం. ఈ గెలుపుతో 5,000 రోజులకు పైగా సాగిన నిరీక్షణకు ఇంగ్లండ్ ముగింపు పలికింది. బ్రెండన్ మెక్కల్లమ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంగ్లండ్ 45 టెస్టులు ఆడి, 25 గెలిచి 17 ఓడింది.అయితే సిడ్నీలో భారీ ఓటమి ఎదురైతే జట్టు నాయకత్వంపై నిజాయితీగల చర్చలు తప్పవని వాన్ హెచ్చరించాడు. "స్టోక్స్, బాజ్ (మెక్కల్లమ్) కొనసాగుతారని నాకు అనుమానం లేదు. కానీ సిడ్నీలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోతే, లోతైన ఆత్మపరిశీలన అవసరం. కొన్ని తప్పులు జరిగాయని అంగీకరించకపోతే ముందుకు వెళ్లడం కష్టం" అని అన్నాడు. అతి వేగంగా మార్పులు చేయడం సరైన మార్గం కాదని, కానీ తప్పులను ఒప్పుకుని పరిపక్వతతో ముందుకు సాగాలని వాన్ సూచించాడు. జట్టు మాటల్లో, ఆటలో మరింత



మెచ్యూరిటీ అవసరమని, అలా చేస్తేనే స్టోక్స్%--%మెక్కల్లమ్ కాంబినేషన్ బలంగా కొనసాగుతుందని అభిప్రాయపడ్డాడు.

# ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందో..!

- 2027 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ కష్టమే
- టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

ప్రపంచకప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా టీమ్‌ఇండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు వన్డే ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఈ పరిస్థితి తలెత్తుతుందని అన్నాడు. ఓ హిందీ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు."విరాట్, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడడం చాలా చర్చకు దారితీసింది. అయితే టీ20 లీగ్‌ల విస్తరణ, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వాటికంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్‌కు ఉన్న విలువ క్రమంగా తగ్గిపోతోంది. 2027 ప్రపంచకప్ తర్వాత వన్డేల భవిష్యత్తుపై నాకు నమ్మకం లేదు. వన్డే ఫార్మాట్ గురించి నేను కాస్త ఆందోళన చెందుతున్నాను. వాస్తవానికి నేను విజయ్ హజారే ట్రోఫీని ఫాలో అవుతున్నాను. కానీ నేను సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని ఫాలో అయినంతగా విజయ్ హజారే ట్రోఫీని అనుసరించడం కాస్త కష్టంగా ఉంది. అలాగే ప్రేక్షకులు ఏ ఫార్మాట్‌లో క్రికెట్ ను చూడాలనుకుంటున్నారో మనం తెలుసుకోవాలి. టెస్ట్ క్రికెట్‌కు ఇంకా స్పేస్ ఉందని నేను భావిస్తున్నాను. కానీ వన్డే క్రికెట్‌కు మాత్రం స్థానం లేదని నేను గట్టిగా నమ్ముతున్నాను." అని అశ్విన్ తెలిపాడు.కోహ్లీ, రోహిత్ (ఇద్దరూ కలిపి 86 వన్డే సెంచరీలు) రిటైర్ అయిన తర్వాత వన్డే ఫార్మాట్ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం



చేశాడు అశ్విన్. కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నారని, దాంతో క్రీడాభిమానులు విజయ్ హజారే ట్రోఫీని చూడటం ప్రారంభించారని అన్నాడు. ఏదైనా క్రీడ ఎల్లప్పుడూ వ్యక్తుల కంటే గొప్పదని మనకు తెలుసని, కానీ కొన్నిసార్లు ఈ ఆటగాళ్ల (రోహిత్-కోహ్లీ) ఆటను ఆసక్తిగా మార్చడానికి తిరిగి రావాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు. "విజయ్ హజారే ట్రోఫీ వాస్తవానికి ఒక దేశీయ పోటీ. దీనిని ఎక్కువ మంది ఫాలో అవ్వరు (చూడరు). కానీ విరాట్, రోహిత్ ఆడుతున్నందున ఈ ట్రోఫీని చూస్తున్నారు. వారు వన్డే ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పేస్తే పరిస్థితి ఏంటి. 50 ఓవర్ల క్రికెట్ ఒక అదుతేమైన ఫార్మాట్. ఇన్నింగ్స్‌ను ఎలా చక్కదిద్దాలో తెలిసిన మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాడిని ఈ ఫార్మాట్ స ృష్టించింది. వన్డే ఫార్మాటే ఎంఎస్ ధోని లాంటి ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. ధోనీ చివరిలో చెలరేగిపోవడానికి ముందు 10-15 ఓవర్ల పాటు సింగిల్స్ తీసేవాడు. ఇప్పుడు ధోని లాంటి ఆటగాళ్లు లేరు. అలా ఆడాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే మీరు రెండు కొత్త బంతులతో ఆడుతున్నారు. సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లతో ఆడుతున్నారు." అని అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. అలాగే ఐసీసీ తన క్యాలెండర్‌ను పునర్ పరిశీలించాలని అశ్విన్ కోరాడు. వన్డే ఫార్మాట్ నిరుపయోగంగా మారిందన్నాడు. ప్రతి ఏటా ఆదాయం కోసం ఒక ఐసీసీ టోర్నమెంట్ జరుగుతోందని అన్నాడు. కానీ ఫిఫా ఎలా చేస్తుందో చూడండని పేర్కొన్నాడు. "ఫుట్‌బాల్ లీగ్‌లు (ఈపీఎల్, లా లిగా, సీరీ ఏ, బుండెస్లిగా) జరుగుతున్నాయి. వారు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ప్రపంచకప్‌ను నిర్వహిస్తారు. ప్రపంచకప్ ఒక ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కాబట్టి దానికి విలువ ఉంది. అయితే క్రికెట్‌లో మరీ ఎక్కువ ద్వైపాక్షిక సిరీస్‌లు, ఎక్కువ ప్రపంచ కప్‌లు నిర్వహించడం కొంచెం అతిగా అనిపిస్తుంది. రాబోయే టీ20 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా వర్సెస్ యూఎస్ఏ, టీమ్ ఇండియా వర్సెస్ నమీబియా వంటి మ్యాచ్‌లు ఒక రకంగా క్రికెట్‌కు ప్రేక్షకులను దూరం చేస్తాయి. నిజంగా వన్డే క్రికెట్‌కు ప్రాముఖ్యం తీసుకురావాలనుకుంటే టీ20 ఎక్కువగా ఆడి ప్రతి నాలుగేళ్లకు ఒకసారి వన్డే ప్రపంచకప్ పెట్టండి." అని అశ్విన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు.

# విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తాచాటాలని చూస్తోన్న గిల్



టీమిండియా టెస్టు, వన్డే సారథి శుబ్‌మన్ గిల్ ఫాంలోకి వచ్చే టైం వచ్చేసిందా. సౌతాఫ్రికాతో ఇటీవల జరిగిన సిరీస్ లలో గిల్‌కు ఆశించిన స్థాయిలో ఆడలేదు. తమ మార్క్ బ్యాటింగ్ ఎక్కడా కూడా కనబడలేదు. అనంతరం గాయాల భారిన పడి రెండో టెస్టుతో పాటు వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ తర్వాత కోలుకుని టీ20 సిరీస్‌కు వచ్చినా అతని బ్యాట్ నుంచి ఆశించిన స్కోర్ రాలేదు. దీంతో అతడ్ని పక్కనబెట్టారు. అయితే ఇప్పుడు మళ్లీ గిల్ ఫాంలోకి వచ్చే అవకాశం వచ్చింది. విజయ్ హజారే ట్రోఫీ తనకు వరంలా మారబోతుంది. విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తా చాటి తిరిగి ఫామ్‌లోకి రావాలని గిల్ భావిస్తున్నాడు. ఫాం కోల్పోయి అవకాశం కోసం ఎదురుచూస్తున్న స్టార్ ప్లేయర్లంతా విజయ్ హజారే ట్రోఫీలో రాణించి తిరిగి మైదానంలో అడుగుపెట్టాలని తహతహలాడుతున్నారు. ఇందులో భాగంగా రిషభ్ పంత్ ఢిల్లీ టీంకు సారథిగా ఉన్నాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి ఆంధ్ర జట్టు కెప్టెన్‌గా ఉండగా.. రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్ర, సరఫ్‌రాజ్ ఖాన్ ముంబై, దేవదత్ పడిక్కల్ కరాటక తరఫున ఇప్పటికే తమ మార్క్ ప్రదర్శన ఇచ్చేస్తున్నారు. ఇక భారత బ్యాటింగ్ దిగ్గజాలు విరాట్ కోహ్లి ఢిల్లీ టీంకు, రోహిత్ శర్మ ముంబై తరఫున ఈ టోర్నీలో రెండేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నారు. అభిషేక్ శర్మ సైతం పంజాబ్ తరఫున బరిలోకి దిగాడు. మరోవైపు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. జనవరి 6,8వ తేదీల్లో గుజరాత్, సర్వీసెస్ జట్లతో జరిగే మ్యాచ్‌లలో సౌరాష్ట్రకు జడ్డూ ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఇక కరాటక తరఫున వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 3, 6 తేదీల్లో త్రిపుర, రాజస్తాన్ జట్లతో ఆడబోతున్నాడు.న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ లో కోహ్లి, రోహిత్, గిల్,జడేజా, కేఎల్ రాహుల్ బరిలో దిగనున్నారు. స్వదేశంలో కివీస్‌తో టీమిండియా మూడు వన్డే, ఐదు టీ20లు ఆడనుంది. జనవరి 11న గుజరాత్ లోని వడోదరా స్టేడియంలో తొలి వన్డే జరగబోతుంది.

# రిటైర్మెంట్ ప్రకటించే యోచనలో ఉస్మాన్ ఖవాజా

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో తనదైన ముద్ర వేసిన సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగాలని యోచిస్తున్నారు. 2026 నాటికి ఆయన ఆట నుంచి విరామం తీసుకునే మొదటి ఆటగాడిగా నిలిచే అవకాశం ఉందని క్రీడా వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. వయసు రీత్యా, భవిష్యత్తు ప్రణాళికల ద ృష్ట్యా ఆయన ఈ నిరయం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్‌లో అత్యంత నమ్మకమైన ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్న ఉస్మాన్ ఖవాజా కెరీర్ ముగింపు దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం 37 ఏళ్ల వయసున్న ఖవాజా, రాబోయే ఏడాది లేదా రెండేళ్లలో తన అంతర్జాతీయ కెరీర్‌కు స్వస్తి పలకాలని భావిస్తున్నారు. ముఖ్యంగా 2026లో ఆయన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఖవాజా రిటైర్మెంట్ వెనుక ప్రధానంగా పెరుగుతున్న వయస్సు, ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయి. గత కొన్ని ఏళ్లుగా ఆయన ఆస్ట్రేలియా తరపున టెస్టుల్లో అదుతేమైన ప్రదర్శన ఇస్తున్నప్పటికీ, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఆయన తప్పుకోవాలని చూస్తున్నారు. 2025-26లో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ తర్వాత ఆయన ఆటకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.పాకిస్థాన్‌లో జన్మించి, ఆస్ట్రేలియా జాతీయ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన ఖవాజా ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. టెస్టుల్లో 5000కు పైగా పరుగులు చేసిన ఆయన, క్లిష్ట పరిస్థితుల్లో జట్టును ఆదుకోవడంలో సిద్ధహస్తుడు. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్‌కు



ఆయనే ప్రధాన బలంగా నిలిచారు.ఖవాజా ఒకవేళ 2026 ప్రారంభంలోనే రిటైర్ అయితే, ఆస్ట్రేలియా మేనేజ్‌మెంట్ కొత్త ఓపెనర్ కోసం అన్వేషణ ప్రారంభించాల్సి ఉంటుంది. ఇప్పటికే స్టీవ్ స్మిత్‌ను ఓపెనర్‌గా ప్రయోగించిన ఆసీస్, భవిష్యత్తు కోసం శామ్ కొంస్టాస్ వంటి యువ ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది. ఖవాజా తన రిటైర్మెంట్‌పై అధికారికంగా ఇంకా ఎటువంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్, శారీరక శ్రమను ద ృష్టిలో ఉంచుకుని ఆయన 2026లో వీడ్కోలు పలకడం దాదాపు ఖాయమని తెలుస్తోంది.

# సైక్ సిద్ధార్థ సినిమా రివ్యూ నందు హిట్టు కొట్టాడా



మూవీ రివ్యూ: సైక్ సిద్ధార్థ
నటీనటులు: శ్రీ నందు, యామిని భాస్కర్, నరసింహ ఎస్, ప్రియాంక రెబెక్కా, సుకేష్ తదితరులు..
సంగీతం: స్మరన్ సాయి
సినిమాటోగ్రఫీ: కె. ప్రకాష్ రెడ్డి
నిర్మాతలు: శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి
దర్శకత్వం: వరుణ్ రెడ్డి


హీరోగా నిలదొక్కుకోవడానికి దాదాపు 19 ఏళ్లుగా పోరాడుతున్న నందు.. ఈసారి రొటీన్ కి భిన్నంగా సైక్ సిద్ధార్థతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆడియన్స్‌ని టార్గెట్ చేస్తూ.. కాస్త ట్రిక్కీ కాన్సెప్ట్‌తో చేసిన ఈ ప్రయోగం న్యూ ఇయర్‌కి ఎలాంటి కిక్ ఇచ్చింది..? ఆడియన్స్‌ని ఏ మేరకు ఆకట్టుకుంది..? పూర్తి రివ్యూలో చూద్దాం.

కథ:సిద్ధార్థ (శ్రీ నందు) తన బిజినెస్ పార్ట్నర్స్ అయిన మన్సూర్, తన గర్ల్‌ఫ్రెండ్ త్రిష వల్ల 3 కోట్ల రూపాయలు నష్టపోతాడు. చేతిలో చిల్లీగవ్వ లేక, అద్దెలు కట్టలేక రోడ్డున పడి బస్తీలో తలదాచుకుంటాడు. మోసం చేసిన మన్సూర్ మీద సిద్ధార్థ లీగల్ కేసు వేస్తే.. మన్సూర్ ఫ్రెండ్ రేవంత్ సెటిల్మెంట్ కోసం ట్రై చేస్తుంటాడు. మరోవైపు త్రిష ఇటు సిద్ధార్థ, అటు మన్సూర్ మధ్య ఊగిసలాడుతుంటుంది. జీవితం ఇలా వాష్ అవుట్ అయిన టైంలో సిద్ధార్థకు శ్రావ్య (యామిని భాస్కర్) పరిచయం అవుతుంది. భర్త చేతిలో హింస అనుభవిస్తున్న డాన్సర్ ఆమె. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సిద్ధార్థ లైఫ్ ఎలాంటి మలుపులు తిరిగింది? తన సమస్యల సుడిగుండం నుంచి ఎలా బయటపడ్డాడు? అనేది తెరపై చూడాలి.కథనంఏ సినిమా తీసుకున్నా కథ అదే ఉంటుంది. కథనంలోనే మ్యాజిక్ చేయాల్సి ఉంటుంది. అలాంటి మ్యాజిక్కే సైక్ సిద్ధార్థ విషయంలో చేయాలని చూసారు మేకర్స్. ఈ సినిమాని ఒక ట్రిక్కీ మోడ్‌లో నడపాలని ప్లాన్ చేశారు. కానీ రొటీన్ కథ కావడంతో అక్కడక్కడా బోర్ కొడుతుంది. కానీ ఎడిటింగ్ ప్యాట్రన్ కొత్తగా ఉండటం ఈ సినిమాకు కలిసొచ్చే విషయం. ఆడియన్స్‌కి అక్కడక్కడా స్లో నెరేషన్ అనిపించినా.. కొత్తగా కూడా అనిపిస్తుంది. అక్కడక్కడా కొన్ని కామెడీ సీన్స్ నవ్వించినా, అవి చాలా తక్కువ. కథనం కూడా చాలా ప్రెడిక్టబుల్‌గా సాగుతుంది. కానీ సీన్స్ వేటికవే కొత్తగా రాసుకోవడానికి ప్రయత్నించాడు దర్శకుడు వరుణ్ రెడ్డి. సింపుల్ సీన్స్ కూడా తన నటన ప్లస్ ఎడిటింగ్‌తో కొత్తగా మార్చేసాడు నందు. సిద్ధార్థ క్యారెక్టర్ ద్వారా సినిమాను నడిపించాలని చూసినా.. అతనికి సరైన బ్యాక్ స్టోరీ లేకపోవడంతో ఆడియన్స్ ఎమోషనల్‌గా అంతగా కనెక్ట్ కాలేకపోయారు. ప్రతీది కామిక్ దారిలోనే చెప్పాలని చూసాడు దర్శకుడు. లైఫ్ ని ఒక గేమ్ లా చూసే సిద్ధార్థ మెంటాలిటీని, అతని బ్రెయిన్‌లో జరిగే సంఘర్షణను చూపించే ప్రయత్నం డైరెక్టర్ చేశాడు. కానీ ఆ కాన్సెప్ట్ కు తగ్గ డెప్త్ రైటింగ్‌లో కూడా ఉండుంటే సినిమా నెక్స్ట్ లెవల్‌లో ఉండేది. కొత్తగా, కూల్ గా చూపించాలనే తాపత్రయం కనిపించింది. ఫస్టాఫ్‌తో పోలిస్తే సెకండాఫ్ పర్లేదు.. ఎమోషనల్‌గానూ బాగానే ఉంది. సైక్ సిద్ధార్థ ఒక ప్రయోగాత్మక చిత్రం. రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా '%చీవష-చాస్త్రవ%' మేకింగ్‌తో తీసిన సినిమా ఇది. నందు నటన, కొన్ని క్రేజీ మూమెంట్స్ బాగున్నాయి. అయితే లోతైన కథనం లేకపోవడం, ఎమోషనల్ కనెక్ట్ మిస్ అవ్వడం మైనస్. ఒక లిమిటెడ్ సెట్ ఆఫ్ ఆడియన్స్‌క.. మరీ ముఖ్యంగా ప్రయోగాలను ఇష్టపడే వారికి ఈ సినిమా నచ్చొచ్చు.నటీనటులు:శ్రీనందు ఈ సినిమా కోసం ప్రాణం పెట్టాడు. తన ఇమేజ్ చట్రాలన్నీ బ్రేక్ చేశాడనే చెప్పాలి. అమాయకంగా కనిపిస్తూనే, డేంజరస్‌గా ప్రవర్తించే పాత్రలో జీవించాడు. పాత్ర డిమాండ్ మేరకు ఎక్కడా వెనక్కి తగ్గకుండా 100% ఎఫర్ట్ పెట్టాడు. యామిని భాస్కర్ కూడా శ్రావ్య పాత్రలో చాలా క్యూట్‌గా కనిపించింది. ఆమె పాత్రకు పూర్తి న్యాయం చేసింది. లీడ్ పెయిర్ మినహాయిస్తే మిగిలిన నటీనటులు ఎవరూ ఆడియన్స్‌కు పెద్దగా ఐడియా లేదు. అయినా కూడా హీరో ఫ్రెండ్ పాత్రలో ఒకటి బాగా పేలింది. తమ పాత్రల్లో అంతగా ఒదిగిపోలేకపోయారు. చాలా సన్నివేశాల్లో వాళ్ల నటన కృత్రిమంగా అనిపిస్తుంది.టెక్నికల్ టీం:స్మరన్ సాయి సంగీతం డిఫెరెంట్‌గా ఉంది.. అలాగే ఎడిటింగ్ కూడా కొత్తగా అనిపించింది. సినిమాటోగ్రఫీ పర్లేదు. దర్శకుడు వరుణ్ రెడ్డి రాసుకున్న స్క్రీన్ ప్లే ఇంకాస్త టైట్‌గా ఉండుంటే బాగుండేది. నిర్మాణ విలువలు బాగున్నాయి.




తెలుగు అడియన్స్ హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్న హీరోయిన్లలో స్నేహ ఒకరు. ప్రస్తుతం ఆమె వయసు 44 సంవత్సరాలు. ఇప్పటికీ విభిన్న పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. అందంతోపాటు.. చిరునవ్వుతో కోట్లాది మంది ప్రజలను ఆకట్టుకుంది ఈ అమ్మడు. తాజాగా తన అందానికి రహస్యాన్ని వెల్లడించింది స్నేహ.స్నేహ.. తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. గోపిచంద్ నటించిన తొలి వలపు సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసిన ఈ అమ్మడు.. ఆ తర్వాత తెలుగులో అత్యధిక అవకాశాలు అందుకుంది. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. స్నేహ.. తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. గోపిచంద్ నటించిన తొలి వలపు సినిమాతో కథానాయికగా తెరంగేట్రం చేసిన ఈ అమ్మడు.. ఆ తర్వాత తెలుగులో అత్యధిక అవకాశాలు అందుకుంది. తక్కువ సమయంలోనే తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది.18 ఏళ్ల వయసులోనే నటిగా సినీ ప్రయాణం స్టార్ట్ చేసింది స్నేహ. తెలుగులో అత్యధిక చిత్రాల్లో నటించి తనదైన ముద్ర వేసింది. తమిళ్ నటుడు ప్రసన్న కుమార్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరికి అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. 18 ఏళ్ల వయసులోనే నటిగా సినీ ప్రయాణం స్టార్ట్ చేసింది స్నేహ. తెలుగులో అత్యధిక చిత్రాల్లో నటించి తనదైన ముద్ర వేసింది. తమిళ్ నటుడు ప్రసన్న కుమార్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. వీరికి అమ్మాయి, అబ్బాయి ఉన్నారు.పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు బ్రేక్ తీసుకున్న స్నేహ.. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. తెలుగులో యంగ్ హీరోల సినిమాల్లో కీలకపాత్రలు పోషించి మెప్పించింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్నేహ మాట్లాడుతూ తన ఫిట్నెస్, డైట్ సీక్రెట్స్ రివీల్ చేసింది. పెళ్లి తర్వాత కొన్నాళ్లు సినిమాలకు బ్రేక్ తీసుకున్న స్నేహ.. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. తెలుగులో యంగ్ హీరోల సినిమాల్లో కీలకపాత్రలు పోషించి మెప్పించింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్నేహ మాట్లాడుతూ తన ఫిట్నెస్, డైట్ సీక్రెట్స్ రివీల్ చేసింది.ప్రతి రోజూ శరీరానికి అవసరమైన విభిన్న వ్యాయామాలు చేస్తానని.. బరువు తగ్గేందుకు కూడా వర్కవుట్స్ చేస్తానని తెలిపింది. చిన్నప్పటి నుంచి ఇంట్లో చేసిన ఆహారం అంటే తనకు చాలా ఇష్టమని.. తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకుంటానని చెప్పుకొచ్చింది. ప్రతి రోజూ శరీరానికి

# కోట శ్రీనివాసరావు తమ్ముడి గురించి తెలుసా



దిగ్గజ నటుడు కోటా శ్రీనివాసరావు గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో రకరకాల పాత్రలు చేసి మెప్పించారు కోటా శ్రీనివాసరావు. గత ఏడాది జులైలో అనారోగ్య సమస్యలతో కోటా శ్రీనివాసరావు కన్నుమూశారు. ఆయన సోదరుడు కూడా టాలీవుడ్ నటుడే.. పలు సినిమాల్లో విలన్ గానూ మెప్పించారు ఆయన. ఆయన పేరు కోట శంకర్ రావు. ఆయన చాలా మందికి సుపరిచితులే.. విలన్ గా మెప్పించిన ఆయన సీరియల్స్ లోనూ కనిపించి ఆకట్టుకున్నారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. టీవీ రంగం నుంచి సినిమాలకు వెళ్లే నటుల గురించి, వారికి ఎదురయ్యే సవాళ్ల గురించి కోట శంకర్ రావు తన అభిప్రాయాలను పంచుకున్నారు.ఓజీ, సంక్రాంతికి వస్తున్నాం, హిట్3 కాదు.. ఈ ఏడాది బిగెస్ట్ హిట్ సినిమా గతంలో టీవీ నటులు సినిమాలకు సెట్ కారనే ఊహ ఉండేదని, అయితే ఇప్పుడు ఆ పరిస్థితి మారిందని ఆయన అన్నారు. అయితే, టీవీ నుంచి వచ్చి సినిమా స్టార్స్ అయినవారు ఏ భాషలోనైనా చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారని ఆయన పేర్కొన్నారు, హిందీలో కొంతమంది ఉన్నప్పటికీ, ఇది చాలా పరిమితంగానే ఉందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఓవర్ ఎక్స్పోజర్ అని కోట శంకర్ రావు అన్నారు. టీవీలో రోజు కనపడటం, సీరియల్స్, ప్రమోల ద్వారా ప్రేక్షకులు నిరంతరం చూస్తుండటం వల్ల ఓవర్ ఎక్స్పోజర్ అవుతుందని, ఇది నటులకు కొంత ప్రమాదకరమని ఆయన అన్నారు.ఆ స్టార్ హీరో నన్ను బెదిరించే వాడు.. షాకింగ్ విషయం చెప్పిన హీరోయిన్ మీనాటీవీలో ఎంత కష్టపడి నటించినా, అనేక పాత్రలు చేసినా, టీవీ రంగం తన మనసుకు నచ్చిన విధంగా నటనను ప్రదర్శించడానికి, ఆర్థికంగా, కీర్తి ప్రతిష్టలు సంపాదించడానికి చాలా సహాయపడిందని అన్నారు. అలాగే తన అన్న కోట శ్రీనివాసరావు గురించి మాట్లాడుతూ.. మా అన్నయ్య ఇంట్లో కుటుంబ సభ్యులను కలిసే సమయం లేకుండా గడిపారు. నాకు సినిమా అవకాశాలు కావాలని ఆయనను అడిగాను ఆయన కూడా సహాయం చేశారని కోట శంకర్ రావు అన్నారు. బిజీ షెడ్యూలు వల్ల అన్నయ్య ఫ్యామిలీకి దూరంగా ఉండేవారు. 120 రోజుల వరకు ఫ్యామిలీకి దూరంగా ఉండేవారు అని అన్నారు కోట శంకర్ రావు.


# కెరీర్‌లో ఎప్పుడూ లేనంత కన్‌ఫ్యూజన్‌లో సూపర్‌స్టార్ రజనీకాంత్!

సూపర్‌స్టార్ రజనీకాంత్ కెరీర్‌లో ఇప్పటివరకు ఎన్నడూ లేని స్థితి ఏర్పడింది. జైలర్ 2 తర్వాత ఆయన చేయబోయే సినిమాకు దర్శకుడు ఫిక్స్ కాకపోవడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కమల్ హాసన్ నిర్మాణంలో రెండు సినిమాలకు రజనీ కమిట్ అయిన సంగతి తెలిసిందే. వీటిలో మొదటి ప్రాజెక్ట్‌కు సుందర్ సి దర్శకత్వం చేయనున్నట్టు అనౌన్స్‌మెంట్ వీడియో రిలీజ్ చేశారు. కానీ కొద్ది రోజులకే సుందర్ సి వెనక్కి తగ్గడంతో ప్రాజెక్ట్ మళ్లీ సందిగ్ధంలో పడింది.అనంతరం 'పార్కింగ్' ఫేమ్ రామ్ కుమార్ బాలకృష?న్ పేరు బలంగా వినిపించింది. ఆయన రజనీకి స్క్రిప్ట్ నెరేషన్ ఇచ్చి సూపర్‌స్టార్‌ను ఆకట్టుకున్నారని టాక్ వచ్చింది. కానీ ఇప్పటివరకు అధికారిక అనౌన్స్‌మెంట్ రాలేదు. తాజాగా 'డ్రాగన్' సినిమాతో హిట్ అందుకున్న అశ్వత్ మారిముత్తు ఈ ప్రాజెక్ట్‌ను డైరెక్ట్ చేయబోతున్నాడనే ప్రచారం ఊపందుకుంది. అశ్వత్ రజనీకి బౌండ్ స్క్రిప్ట్ చెప్పి ఆకట్టుకున్నట్లు చెన్నై వర్గాల సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి జనవరి 2026లో అధికారిక ప్రకటన రావచ్చని అంచనా వేస్తున్నారు.నిజానికి రజనీకాంత్‌కు ఇలాంటి సందిగ్ధం ఎప్పుడూ ఎదురుకాలేదు. ఆరోగ్య కారణాలతో సినిమాల స్పీడ్ తగ్గించాలని నిర?యించుకున్న ఈ సూపర్‌స్టార్, ఇంకా మూడేళ్లలో రిటైర్‌మెంట్ ప్రకటన చేయవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. అందుకే కెరీర్ చివరి దశలో చేసే సినిమాల విషయంలో జాగ్రత్తగా ఉంటున్నారట. త్వరగా షూటింగ్ పూర్తి చేసి, అధిక క్వాలిటీ ఇచ్చే దర్శకులనే ఎంచుకుంటున్నారు. ఇప్పటివరకు నెల్సన్ దిలీప్ కుమార్ మాత్రమే ఆ అంచనాలను అందుకున్నాడని టాక్.ప్రస్తుతం రజనీ జైలర్ 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. నెల్సన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సీక్వెల్ 2026 జూన్ లేదా ఆగస్టులో రిలీజ్ కానుంది. షూటింగ్ రెగ్యులర్‌గా సాగుతున్నప్పటికీ, రజనీ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మధ్యలో బ్రేక్స్ ఇస్తున్నారు. జైలర్ 2 పూర్తయిన తర్వాతే తదుపరి ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్తుంది.కమల్ హాసన్ %--% రజనీ కాంబినేషన్ మల్టీస్టారర్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ ఇద్దరు లెజెండ్స్‌ను బ్యాలెన్స్ చేయగల సమర్థుడు ఎవరనే ప్రశ్న అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. రాజమౌళి లాంటి దర్శకులు చేయగలిగినా, వారి బిజీ షెడ్యూల్, సినిమా తీయడానికి పడుతున్న సమయాన్ని దృష్టిలో ఉంచుకుంటే అది కష్టమే. రజనీ టార్గెట్ ఒక్కటే %--% తక్కువ సమయంలో ఎక్కువ క్వాలిటీ ఇచ్చే దర్శకుడు.ఇలాంటి సమయంలో యంగ్ డైరెక్టర్ల వైపు చూడటం రజనీకి కొత్త అనుభవం.



అశ్వత్ మారిముత్తు లేదా రామ్ కుమార్ బాలకృష?న్‌లో ఎవరు ఈ బాధ్యతను తీసుకుంటారో చూడాలి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





## అతడు నాకు ప్రపోజ్ చేశాడు వెంటనే ఓకే చెప్పేశాను అనుష్క

సాధారణంగా సినీ పరిశ్రమలో కొంతమంది నటీమణులు స్టార్డమ్ సంపాదించడమే కాకుండా అటు ప్రేక్షకుల హృదయాలను కూడా శాసిస్తున్నారు. అలాంటి హీరోయిన్లలో అనుష్క శెట్టి ఒకరు. పాన్ ఇండియా సినీప్రియుల మనసులలో దేవసేనగా చెరగని ముద్ర వేసింది. అందంతోపాటు అదుతేమైన నటనతో జనాలను కట్టిపడేసింది. బాహుబలి సినిమాతో భారీ విజయాన్ని ఖాతాలో వేసుకున్న స్వీటీ.. ఆ తర్వాత మాత్రం సినిమాలు తగ్గించేసింది. కొన్నాళ్లు బ్రేక్ తీసుకున్న ఈ అమ్మడు.. ఇప్పుడు మరోసారి సినీప్రియులను అలరిస్తుంది. ఇటీవలే ఘాటీ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. లేడీ ఓరియెంటెడ్ డ్రామాగా వచ్చిన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ప్రస్తుతం అనుష్క అటు ఇండస్ట్రీలో.. ఇటు సోషల్ మీడియాలో సైలెంట్ అయ్యింది. ప్రస్తుతం ఆమె వయసు 40 సంవత్సారాలు. ఇప్పటికీ పెళ్లి మాటెత్తకుండా సింగిల్ గా ఉంటుంది.ఇదెలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో అనుష్క చేసిన కామెంట్స్ వైరల్ గా మారాయి. తనకు 6వ తరగతిలోనే లవ్ ప్రపోజల్ వచ్చిందని.. ఐ లవ్ వ్యూ అనే మాటకు అర్థం తెలియక తాను కూడా సరే అన్నానని గుర్తుచేసుకుంది. “”నేను 6వ తరగతి చదువుతున్నాను. ఒక అబ్బాయి నా దగ్గరకు వచ్చి 'ఐ లవ్ యు' అని అన్నాడు. ఆ వయసులో, నాకు ఆ పదానికి అర్థం కూడా తెలియదు. కానీ అతను నన్ను అడిగినప్పుడు, నేను అమాయకంగా 'సరే' అని చెప్పాను. ఇప్పుడు అది తన జీవితంలో అందమైన జ్ఞాపకం” అంటూ చెప్పుకొచ్చింది. ఇప్పుడు అనుష్క కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.

# ఆ రెండు పొరపాట్ల కారణంగా రూ.6 కోట్లు నష్టపోయా





ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ తెలుగు సినీ పరిశ్రమలో గీతా ఆర్ట్స్‌కు చెందిన కీలక వ్యక్తిగా చాలా మందికి తెలిసినవాడు. చాలా ఏళ్లుగా గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో భాగమై, 'జీఏ2' పేరుతో సినిమాలు నిర్మిస్తున్నారు. ఇటీవల సొంతంగా 'బన్నీ వాసు వర్క్స్' అనే ప్రొడక్షన్ హౌస్ ప్రారంభించారు. సినిమాలు నిర్మించడమే కాకుండా ఇతర చిత్రాలను రిలీజ్ చేస్తూ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు.వంశీ నందిపాటితో కలిసి రిలీజ్ చేసిన తొలి చిత్రం 'లిటిల్ హార్ట్స్' సంచలన విజయం సాధించగా, 'రాజు వెడ్స్ రాంబాయి', 'ఈషా' వంటి చిత్రాలు కూడా మంచి ఫలితాలు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో బన్నీ వాసు సొంత నిర్మాణంలో వచ్చిన 'మిత్రమండలి' మాత్రం అందరినీ నిరాశపరిచింది. ప్రియదర్శి, నిహారిక ఎన్ఎం లీడ్ రోల్స్‌లో నటించిన ఈ కామెడీ డ్రామా విడుదలకు ముందు భారీ హైప్ క్రియేట్ చేసింది. కానీ థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకోలేక బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది.తాజాగా ఒక ఇంటర్వ్యూలో బన్నీ వాసు ఈ సినిమా గురించి ఓపెన్ అయ్యారు. 'మిత్రమండలి' వల్ల తమకు రూ.6 కోట్ల నష్టం వచ్చిందని స్వయంగా వెల్లడించారు. అంతకుముందు మేకింగ్ సమయంలో సినిమా బాగా ఆడుతుందని, కామెడీ బాగా వర్కవుట్ అవుతుందని కాన్ఫిడెన్స్‌గా ఉన్నామని చెప్పారు. కానీ ఎడిటింగ్‌లో పొరపాటు జరిగిందని, ఆర్ఆర్ (రీ-రికార్డింగ్) కూడా సరిగా రాలేదని అన్నారు.అతి పెద్ద తప్పు అని బన్నీ వాసు చెప్పారు. మరో విషయం ఏంటంటే.. రిలీజ్‌కు ముందు ఫైనల్ కాపీని తాను చూడలేదట. సెంటిమెంట్ కారణాలతో ఒక గుడికి వెళ్లి మూడు రోజులు అందుబాటులో లేకపోవడంతో ఆ అవకాశం మిస్ అయిందని వివరించారు. ప్రీమియర్ షోలో థియేటర్‌లో కూర్చుని సినిమా చూసినప్పుడు, తాను అనుకున్న చోట జనాలు నవ్వకపోవడంతో సినిమా మిస్ ఫైర్ అయినట్లు అర్థమైందని చెప్పారు. ”ఈ సినిమా వల్ల అందరం కలిపి రూ.6 కోట్లు పోగొట్టుకున్నాం” అని బన్నీ వాస్ అంగీకరించారు.అక్టోబర్ 2025లో విడుదలైన 'మిత్రమండలి' బ్రేక్ ఈవెన్ కావాలంటే సుమారు 10 కోట్లు రాబట్టాల్సి ఉండగా, టోటల్ రన్‌లో కేవలం 2 కోట్ల గ్రాస్ మార్క్‌నే తాకింది. దీంతో భారీ నష్టాలు తప్పలేదు. అయినప్పటికీ బన్నీ వాస్ నిరాశ చెందకుండా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే వరుస విజయాలతో ట్రాక్ రికార్డు ఉన్న ఆయనకు ఈ ఒక్క ఫ్లాప్ పెద్దగా ప్రభావం చూపదని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.